ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, ఫిబ్రవరి 27, 2026 | సంపుటి - 22 | సంచిక 152 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## చరమాంకంలో ఎర్రయుద్ధం

**లొంగుబాట్లు, ఎదురు కాల్పుల మధ్య క్షీణిస్తున్న మావోయిస్టు ప్రభావం**

భారతదేశంలో సాయుధ వామపక్ష ఉద్యమం చరిత్రను పరిశీలిస్తే అది ఒక్కసారిగా ఉద్భవించిన ప్రక్రియ కాదని, దీర్ఘకాలిక సామాజిక-ఆర్థిక అసమానతల నేపథ్యంలో రూపుదిద్దుకున్న రాజకీయ ప్రతిస్పందన అని స్పష్టమవుతుంది. భూస్వామ్య దోపిడీ, భూమిలేని కౌలు రైతుల సమస్యలు, అధికార యంత్రాంగం నిర్లక్ష్యం.. ఈ అంశాలు కలిసే అక్కడి సంఘటనలకు దారితీశాయి.

6




## మమతా బెనర్జీ కళ్లు తెరవాలి !

బెంగాల్లో సర్ ప్రక్రియపై అభ్యంతరాలు వ్యక్తం కావడంతో అక్కడ జ్యుడిషియల్ అధికారుల అజమాయిషీలో జరగాలని ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతోపాటే సర్ ప్రక్రియను అడ్డుకోరాదని మమతా బనర్జీకి సుప్రీం గట్టిగానే సూచించింది. నిజానికి సర్ ప్రక్రియ ద్వారా ఓట్లను సంస్కరించడం అవసరమే. తమిళనాట లక్షల్లో ఓట్లు తొలగించారు. గుజరాత్‌లోనూ తొలగించారు. ఇప్పుడు దక్షిణాదిలో కూడా సర్ ప్రక్రియ కొనసాగనుంది.



## ప్రధాని మోడీ రికార్డు

**ఇన్‌స్టాలో 100 మిలియన్లు దాటిన ఫాలోవర్లు**




**న్యూఢిల్లీ, నినాదం:** భారత ప్రధాని నరేంద్ర మోదీ మరో అరుదైన గుర్తింపును సొంతం చేసుకున్నారు. ప్రపంచంలో 100 మిలియన్ ఇన్‌స్టా ఫాలోవర్లు కలిగిన తొలి రాజకీయ నేతగా సరికొత్త రికార్డును నెలకొల్పారు. 2014లో ప్రధాని మోదీ తొలిసారిగా ఇన్‌స్టాగ్రామ్‌లో చేరారు.యువతరానికి కనెక్ట్ కావడంతో ఆయన ఫాలోవర్ల సంఖ్య పెరుగుతూనే ఉంది.

2

## ది కేరళ స్టోరీ విడుదలకు బ్రేక్

**సెన్సార్ బోర్డును తప్పుపట్టిన హైకోర్టు**




## ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ

**వసలదారుల పట్ల విధానంపై కోర్టు ఆగ్రహం**

2



**న్యూయార్క్, నినాదం:**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ఆ దేశ న్యాయస్థానాల్లో వరుసగా ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. ప్రపంచ దేశాలపై సుంకాల విషయాల ఇప్పటికే కోర్టు నుంచి వ్యతిరేక తీర్పు రాగా.. తాజాగా వలసదారుల విషయంలోనూ అదే అనుభవం ఎదురైంది.

## పెన్షన్ల హామీ గుదిబండ కానుందా?

- పెంచితే ఖజానాపై భారీగా భారం
- పెంచకుంటే విపక్షాల నుంచి విమర్శలు
- మల్లగుల్లాలు పడుతున్న అధికార పక్షం

6 విశాలాంధ్ర



**హైదరాబాద్, (నినాదం):**

ఆరు గ్యారెంటీలు, పెన్షన్ల పెంపు, తులం బంగారంపై విపక్ష బిఆరఎస్ ఎక్కడికక్కడ నిలదీస్తోంది. దీనికితోడు వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో సర్కార్‌ను నిలదీసేందుకు సన్నద్ధం అవుతోంది. బడ్జెట్ లెక్కలు వేసుకుంటున్న ప్రభుత్వం ఈ మొత్తాలకు మరింత వెచ్చించాలంటే జంకుతోంది. ఇప్పటికే వేలకోట్లు అప్పులకు గాను వడ్డీలు చెల్లిస్తోంది. 2024 సామాజిక సర్వే లెక్కల ప్రకారం ప్రస్తుతం 42.7 లక్షల మందికి పింఛను అందుతోంది. ఇందుకోసం ప్రతి నెలా రూ.950 కోట్ల వరకు ఖర్చవుతోంది. ఈ పింఛన్‌ను ప్రస్తుతానికి రూ.500 చొప్పున పెంచితే.. నెలకు సుమారు రూ.210 కోట్లు అదనంగా అవసరమవుతాయి. అంటే ఏడాదికి రూ.2500 కోట్లకు పైగా భారం ప్రభుత్వంపై పడనుంది.

## కుమ్మెర ఘటనపై స్పందించిన ఎన్‌హెచ్‌ఆర్‌సి

**నాలుగు వారాల్లో నివేదిక అందించాలని ఆదేశం**

2




# ప్రైవేట్ స్కూళ్ల ఫీజులను నియంత్రిస్తాం

## భారతీయ విద్యాభవన్ తరహాలో స్కూళ్లు



- మౌలిక వసతులతో పాటు.. బ్రేక్‌ఫాస్ట్
- విజయ డెయిరీ ద్వారా అవసరమైన పాల సరఫరా
- రవాణా కోసం ఎలక్ట్రిక్ బస్సుల వినియోగం
- విద్యారంగంపై సమీక్షలో సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

**హైదరాబాద్,ఫిబ్రవరి26(నినాదం):** కోర్ అర్బన్ రీజియన్‌లో ప్రభుత్వ స్కూల్స్‌లో మౌలిక సదుపాయాల కల్పనపైన దృష్టి సారించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు. భారతీయ విద్యా భవన్, జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూళ్లల్లో ఉన్న మౌలిక సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఉండాలని సూచించారు. గురువారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌పైన సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశర చేశారు. ఈ సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, ▸▸తరువాయి2లో..

### సిఎం రేవంత్‌లో హిమాచల్ మంత్రి భేటీ

హిమాచల్ ప్రదేశ్ మంత్రి విక్రమాదిత్య సింగ్ హైదరాబాద్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసారు. మంత్రిని సిఎం సాదరంగా స్వాగతించి సన్మానించారు.



## ప్రభుత్వ పథకాల అమలు బాధ్యత మీదే : శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులతో సీఎం

2

## వెలుగుమట్ల నెత్తుటి గాయం..

- ఆ 31 ఎకరాల రాబంధులెవరు?
- ఖాకీల బూట్ల కింద నలిగిన పేదవాడి సొంతింటి కల
- కూలిన గోడల కింద పేదవాడి కష్టార్జితం..
- శిథిలాల సాక్షిగా ఉప్పొంగుతున్న కన్నీటి సంద్రం
- రికార్డుల్లో 62 ఎకరాల భూదాన భూమి..
- అధికారులు కూల్చింది 31 ఎకరాల్లోనే!
- మిగిలిన సగం భూమి ఎవరి కడుపులోకి?
- ఆ ఫైళ్లను తొక్కిపెడుతున్న అదృశ్య హస్తం ఎవరిది?
- విప్లవం ముసుగులో పేదల రక్తం తాగిన నకిలీ కామ్రేడ్లు..
- రూ.10 కోట్ల భారీ దోపిడీ



5

**ఖమ్మం, ఫిబ్రవరి 26(నినాదం ):**

అర్ధరాత్రి పన్నెండు గంటల సమయం. లోకం గాఢ నిద్రలో ఉంది. కానీ, ఆ నిరుపేదలకు మాత్రం ఆ రాత్రి కాళరాత్రిగా మారింది. కరెంట్ సరఫరా నిలిపివేశారు. చిమ్మచీకటిని చీల్చుకుంటూ కర్కశమైన జనరేటర్ల వెలుగులు.. వేలాది పోలీసుల బూట్ల చప్పుళ్లు.. ఆ వెంటనే గుండెల్ని దడదడలాడిస్తూ దూసుకొచ్చిన రాక్షస యంత్రాలు! "అయ్యా.. నా బిడ్డ పాలు తాగుతున్నాడయ్యా.. ఒక్క నిమిషం ఆగుండయ్యా.." అంటూ ఓ తల్లి పెట్టిన ఆక్రందన ఆ బుల్డోజర్ల రణగొణధ్వనుల్లో కలిసిపోయింది. "అన్నా.. అప్పు చేసి కట్టుకున్న ఇల్లన్నా.. రేకులు తెచ్చుకోడానికి నా పెళ్లాం పుస్తెల తాడు కుదవబెట్టానన్నా.. కూలగొట్టకండన్నా.." అంటూ ఓ వృద్ధుడు పోలీసుల కాళ్లపై పడి ఏడ్చినా ఆ ఖాకీ హృదయాలు కరగలేదు. కళ్లెదుటే.. పేదవాడు రక్తం ధారపోసి కట్టుకున్న ఇటుక గోడలు పేకమేడల్లా నేలమట్టం అవుతుంటే, ఆ శిథిలాల కింద వారి బతుకులు కూడా సర్వనాశనం అయిపోయాయి.

## తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం



- పేదల ఇళ్లు కూల్చిన దుర్మార్గులు
- ముగ్గురు మంత్రుల పన్నాగం ఇది
- అసెంబ్లీలో మీ పక్షాన పోరాడుతాం
- కోర్టుల్లో పైసా ఖర్చు లేకుండా నిలబడతాం
- వెలుగుమట్ల బాధితులను పరామర్శించిన కెటిఆర్

**ఖమ్మం,ఫిబ్రవరి26(నినాదం):** తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం రాజ్యమేలుతోందని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో తొలగించిన ఆక్రమణలను కేటీఆర్ పరిశీలించారు. బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. వచ్చే నెల16వ తేదీ నుంచి అసెంబ్లీ ప్రారంభ మవుతుందని ఖమ్మం ప్రజల సమస్యను అసెంబ్లీలో ప్రస్తావిస్తామని అన్నారు. అందరూ ధైర్యంగా ఉండాలని అంటూ బాధితులకు కేటీఆర్ మాటిచ్చారు. హైదరాబాద్ నుంచి ఖమ్మం వరకు ఎక్కడ చూసినా కూల్చివేతలేనని ఆరోపించారు. ఖమ్మంలో కూల్చివేసిన కాలనీ ▸▸తరువాయి2లో.

## వైద్యులు మానవతా దృక్పథంతో పేదలకు వైద్య సేవలు అందించాలి

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



**నల్లగొండ ప్రతినిధి, ఫిబ్రవరి25 (నినాదం):**

వైద్యులు డాక్టర్లు తెల్లకోటుకు పరిమితం కాకుండా, మానవతాదృక్పథంతో పేదలకు వైద్య సేవలందించాలని రా ష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ ల మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అప్పీల్ చేశారు. గురువారం నల్గొండ ప్రభు త్వ వైద్య కళాశాల లో "అద్వితీ -2026" పేరున నిర్వ హిం చిన నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల వార్షికోత్సవ కార్యక్ర మానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

▸▸తరువాయి2లో..

## నదుల అనుసంధానమే శ్రీరామరక్ష

- వంశధార నుంచి పెన్నా వరకూ నదులను అనుసంధానించాలి
- పోలవరం `నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టుతో మేలు
- కాళేశ్వరం కట్టినా మేం అభ్యంతరం చెప్పలేదు
- గోదవరిలో వృధా జలాలు వినియోగంలోకి తెస్తాం
- నదుల అనుసంధానంతో తెలుగుతల్లికి జలహారతి పడతా
- తాగు,సాగునీటి సరఫరా లక్ష్యంగా ప్రాజెక్టుల నిర్మాణం
- సాగునీటి రంగంపై శాసనసభలో సీఎం చంద్రబాబు

6 విశాలాంధ్ర

**అమరావతి,ఫిబ్రవరి26(నినాదం):** పోలవరం `నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టు వల్ల ఎవరికీ నష్టం లేదని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు మరోమారు స్పష్టం చేశారు.

## ఇజ్రాయెల్`భారత్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం



2 విశాలాంధ్ర

- యూపీఐ పేమెంట్స్ విషయంలో ఇరు దేశాల మధ్య ఎమ్ఓయూ
- ఏఐ, వ్యవసాయం తదితర రంగాల్లో ఒప్పందాలు
- ఇజ్రాయెల్ పర్యటనలో ప్రధాని మోడీ ప్రకటన
- త్వరలోనే ఇండియా వస్తానన్న నెతన్యాహు

## తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

- మొత్తం 45మందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు
- పలు జిల్లాలకు కొత్త కలెక్టర్ల నియామకం

2




**హైదరాబాద్, నినాదం:** తెలంగాణలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. మొత్తం 45 మందిని బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక్రు ష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలనా అవసరాల ద్రుష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఒకేసారి 45 మంది

Muthoot Finance

**వేలం ప్రకటన ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్**

GSTN - 36AABCT0343B1ZZ

Registered Office: Muthoot Finance Limited, NH Bypass, Palarivattom, Kochi-682 028, Kerala, India. CIN: L65910KL1997PLC011300, Ph:+91 484 4804000, 2396884, 2394712. mails@muthootgroup.com, www.muthootfinance.com

కంపెనీ యొక్క క్రింద పేర్కొనబడిన శాఖలలో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలు, రిడెంప్షన్ కోసం గడువు ముగిసినవి మరియు పదేపదే నోటీసులు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు రిడెంప్షన్ చేయబడలేదు, సంబంధిత తాలూకా వేలం కేంద్రాలలో క్రింద ఇవ్వబడిన వివరాల ప్రకారం వేలం వేయబడతాయని సంబంధిత వారందరికీ ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. ఏదైనా సందర్భంలో, క్రింద పేర్కొన్న తేదీన వేలం నిర్వహించలేకపోతే, వేలంపాటను తదుపరి 2వ వేలం తేదీలకు లేదా తదుపరి తేదీలలో ఇచ్చిన కేంద్రాలలో ఎటువంటి నోటీసు లేకుండా వాయిదా వేసే హక్కు వేలందారునికి ఉంది. వేలం తేదీలో ఏదైనా మార్పు వేలం స్థలంలో ప్రచురించబడుతుంది.

మొదటి వేలం తేదీ : 05.03.2026, 05:00PM, వేలం చిరునామా : H.No.1-1-1 నుండి 1-1-3, మొదటి అంతస్థు, రాజీవ్ గాంధీ చౌక్, జిల్లా:-కొమురం భీమ్ ఆసిఫాబాద్, 504296, (సిర్పూర్ తాలూకా). | 2వ వేలం తేదీ : 20.03.2026, 03:00PM, వేలం చిరునామా : H.No.1-1-1 నుండి 1-1-3, మొదటి అంతస్థు, రాజీవ్ గాంధీ చౌక్, జిల్లా:- కొమురం భీమ్ ఆసిఫాబాద్, 504296, (ఆసిఫాబాద్ జిల్లా). సిర్పూర్-కాగజ్ నగర్(2700)- MAL- 12612, 12613, 12614, 12710, SRS- 465,

మొదటి వేలం తేదీ : 14.03.2026, 05:00PM, వేలం చిరునామా : H.No.11-62/1/4 మల్లికార్జున ఫ్లాజకానపేట రోడ్డు, హుస్నాబాద్ జిల్లా:-సిద్దిపేట, 505467, (హుస్నాబాద్ తాలూకా). | 2వ వేలం తేదీ : 23.03.2026, 04:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, D.No:8-2-25To29, ఫస్ట్ ఫ్లోర్, M.G.Mటవర్స్, పాత బస్టాండ్ ఎదురుగా.సిద్దిపేట-502103, (సిద్దిపేట జిల్లా). హుస్నాబాద్(2266)- MAL- 18886, 19188, SRS- 355, 378, 379,

మొదటి వేలం తేదీ : 16.03.2026, 12:30PM, వేలం చిరునామా : H.No.1-4-249/154/D,D1,E&F, శివ సాయి కాంప్లెక్స్, కుడకుడా రోడ్, జిల్లా:-సూర్యాపేట,508213, (సూర్యాపేట తాలూకా). | 2వ వేలం తేదీ : 24.03.2026, 02:00PM, వేలం చిరునామా : H.No.1-4-249/154/D,D1,E&F, శివ సాయి కాంప్లెక్స్, కుడకుడా రోడ్డు, జిల్లా:-సూర్యాపేట,508213, (సూర్యాపేట జిల్లా). సూర్యాపేట(3483)- MAL- 23090, 23251, 23252, 23253, సూర్యాపేట - చర్చ్ రోడ్(5001)- ZIP- 13, సూర్యాపేట - నల్లాల బావి రోడ్డు(3517)- MAL- 19776, 19777, 20720,

మొదటి వేలం తేదీ : 13.03.2026, 09:30AM, వేలం చిరునామా : హెచ్.నో.2-64, ములుగు, పో: జయశంకర్, భూపాలపల్లి, డిస్ట్:-ములుగు, 506343, (ములుగు - (తే) తాలుక్). | 2వ వేలం తేదీ : 23.03.2026, 12:00PM, వేలం చిరునామా : హెచ్.నో.2-64, ములుగు, పో: జయశంకర్, భూపాలపల్లి, డిస్ట్:-ములుగు, 506343, (ములుగు - (తే) డిస్ట్రిక్ట్). ములుగు(4758)- MAL- 4471, 5295,

మొదటి వేలం తేదీ : 09.03.2026, 05:00PM, వేలం చిరునామా : హెచ్.నెం.3-1-879 నుంచి 884 ఫస్ట్ ఫ్లోర్, సివిఆర్ఎస్ రోడ్డు, జిల్లా:-కరీంనగర్, 505001, (కరీం నగర్ తాలూకా). | 2వ వేలం తేదీ : 20.03.2026, 10:00AM, వేలం చిరునామా : H.No.3-1-879 నుండి 884 మొదటి అంతస్థు, Cvrn రోడ్డు, జిల్లా:-కరీంనగర్, 505001, (కరీం నగర్ జిల్లా). కరీంనగర్-గడియార స్తంభం(2611)- ZIP- 23, కరీం నగర్-Cvrn రోడ్(2260)- MSL- 24056, కరీంనగర్-మంకమ్మ తోట(2335)- MAL- 10849, MSL- 23914, కోతిరాంపూర్(4709)- MAL- 3586, SRS- 190,

మొదటి వేలం తేదీ : 13.03.2026, 05:00PM, వేలం చిరునామా : హెచ్.నో.3-1-94, మస్జిద్ చార్ రాస్తా, డిస్ట్:-పెద్దపల్లి,505172, (పెద్దపల్లి తాలుక్). | 2వ వేలం తేదీ : 20.03.2026, 12:00PM, వేలం చిరునామా : H.No.3-1-94, మస్జిద్ చార్ రస్తా, జిల్లా:-పెద్దపల్లి, 505172, (పెద్దపల్లి జిల్లా). పెద్దపల్లి(4005)- SRS- 266, 296,

మొదటి వేలం తేదీ : 12.03.2026, 09:30AM, వేలం చిరునామా : H.No.6-3-53/4 నెహ్రూ సెంటర్, జిల్లా:-మహబూబాబాద్, 506101, (మహబూబాబాద్ తాలూకా). | 2వ వేలం తేదీ : 25.03.2026, 12:00PM, వేలం చిరునామా : H.No.6-3-53/4 నెహ్రూ సెంటర్, జిల్లా:-మహబూబాబాద్, 506101, (మహబూబాబాద్ జిల్లా). మహబూబాబాద్-నెహ్రూ సెంటర్(3176)- MAL- 28824, 28839, 28849, 29228, 29460, MSL- 22788, 22789, 22818, 22819, SRS- 491, మహబూబాబాద్ - బస్ స్టాండ్ రోడ్(4885)- MAL- 6054, 6244, MSL- 4165, 4208,

మొదటి వేలం తేదీ : 10.03.2026, 09:30AM, వేలం చిరునామా : హెచ్.నెం.8-2-162, ఓల్డ్ లిక్ పక్కన, వైరా రోడ్డు, జిల్లా:-ఖమ్మం, 507001, (ఖమ్మం తాలూకా). | 2వ వేలం తేదీ : 25.03.2026, 02:00PM, వేలం చిరునామా : H.No-8-2-162, ఓల్డ్ లిక్ పక్కన, వైరా రోడ్డు, జిల్లా:-ఖమ్మం, 507001, (ఖమ్మం జిల్లా). ఖమ్మం - డిపో రోడ్డు(5036)- MSL- 1252, ఖమ్మం(1015)- SRS- 357, వైరా(4751)- MAL- 2691, వైరా రోడ్ - ఖమ్మం(4265)- MAL- 9674, 9703, 9705,

మొదటి వేలం తేదీ : 13.03.2026, 12:30PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, #6-60, బీట్ బజార్, ఉత్కూర్, (లక్సెట్టిపేట్ తాలూకా). | 2వ వేలం తేదీ : 20.03.2026, 01:00PM, వేలం చిరునామా : భవంతి నెంబరు 11, మొదటి అంతస్థు, తనిఖీ బంగ్లా దగ్గర, ఎస్.హెచ్ రోడ్డు, జిల్లా:- మంచిర్యాల, 504208, (మంచిర్యాల జిల్లా). లక్సెట్టిపేట్(4334)- SRS- 315, 330,

మొదటి వేలం తేదీ : 06.03.2026, 05:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, #Ub రోడ్ ఎదురుగా: ఉదయ భాస్కర్ థియేటర్ భద్రాచలం, (బుర్గంపాడు తాలూకా). | 2వ వేలం తేదీ : 25.03.2026, 04:00PM, వేలం చిరునామా : హెచ్.నో 6-4-88 1స్ట్ ఫ్లోర్ వెంకటేశ్వర సదన్ గణేశ్ బస్తీ, డిస్ట్:-కొత్తగూడెం ,507101, (బద్రాద్రి కొత్తగూడెం డిస్ట్రిక్ట్). భద్రచలం(4223)- MAL- 11573, 11897, SRS- 419, మణుగూరు(4602)- MAL- 5381, 5402, 5601, MHL- 831, 833, SBS- 78,

మొదటి వేలం తేదీ : 12.03.2026, 05:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 12-222/2, S.No.513/A,279, వెంకటేశ్వర్ థియేటర్ ఎదురుగా, ఆంధ్రా బ్యాంక్ పైన, కమ్మం రోడ్డు, తొరూరు, (తొరూర్ తాలూకా). | 2వ వేలం తేదీ : 25.03.2026, 12:00PM, వేలం చిరునామా : H.No.6-3-53/4 నెహ్రూ సెంటర్, జిల్లా:-మహబూబాబాద్, 506101, (మహబూబాబాద్ జిల్లా). తొర్రూర్(3758)- SRS- 545,

మొదటి వేలం తేదీ : 09.03.2026, 09:30AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్.1-290, మెయిన్ రోడ్డు, సొప్పదండి, కరీంనగర్, (చొప్పదండి తాలూకా). | 2వ వేలం తేదీ : 20.03.2026, 10:00AM, వేలం చిరునామా : H.No.3-1-879 నుండి 884 మొదటి అంతస్థు, Cvrn రోడ్డు, జిల్లా:-కరీంనగర్, 505001, (కరీం నగర్ జిల్లా). చొప్పదండి(4440)- MAL- 4826, ZIP- 12, గంగాధర X రోడ్డు(4025)- MAL- 10860, MSL- 13434,

మొదటి వేలం తేదీ : : 13.03.2026, 09:30AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 14-121, మొదటి అంతస్థు, మెయిన్ రోడ్డు దగ్గర, చెన్నూరు, (చెన్నూర్ తాలూకా). | 2వ వేలం తేదీ : 20.03.2026, 01:00PM, వేలం చిరునామా : భవంతి నెంబరు 11, మొదటి అంతస్థు, తనిఖీ బంగ్లా దగ్గర, ఎస్.హెచ్ రోడ్డు, జిల్లా:- మంచిర్యాల, 504208, (మంచిర్యాల జిల్లా). చిన్నూర్(3700)- SRS- 480,

మొదటి వేలం తేదీ : 07.03.2026, 05:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 3-102, ఫస్ట్ ఫ్లోర్, హైద్రాబాదు మెయిన్ రోడ్డు, స్టేషన్ ఘన్ పూర్, (స్టేషన్ ఘనాపూర్ తాలూకా). | 2వ వేలం తేదీ : 24.03.2026, 10:00AM, వేలం చిరునామా : H.No.2-9-43/1, బస్ స్టాండ్ రోడ్డు, ఎదురుగా:ICICI బ్యాంక్, జిల్లా:-జనగావ్, 506167, (జంగాన్ జిల్లా). స్టేషన్ ఘన్‌పూర్-(2860)- MAL- 16545,

మొదటి వేలం తేదీ : 14.03.2026, 09:30AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 5-6-54 - 56 కృష్ణనగర్, రామగుండం, (రామగుండం తాలూకా). | 2వ వేలం తేదీ : 20.03.2026, 12:00PM, వేలం చిరునామా : H.No.3-1-94, మస్జిద్ చార్ రస్తా, జిల్లా:-పెద్దపల్లి, 505172, (పెద్దపల్లి జిల్లా). గోదావరిఖని(3085)- MAL- 9667, 9909, 9924, MHL- 1152, రామగుండం(3864)- MAL- 8320, 8529, 8551, SRS- 464,

మొదటి వేలం తేదీ : 17.03.2026, 05:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 8-7-152 నుండి 158, మొదటి అంతస్థు, సునీల్ థియేటర్ పక్కన, స్టేషన్ రోడ్డు., (వరంగల్ తాలూకా). | 2వ వేలం తేదీ : 23.03.2026, 10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 8-7-152 నుండి 158, మొదటి అంతస్థు, సునీల్ థియేటర్ పక్కన, స్టేషన్ రోడ్డు., (వరంగల్ జిల్లా). హనంకొండ-ఏనుగులగడ్డ(2469)- MAL- 14713, 14715, 15015, 15071, SRS- 590, 880, 881, హనంకొండ-నైమ్ నగర్(2257)- BTS- 28, MAL- 10157, SRS- 382, 482, హనంకొండ-సుబేదారి(3794)- MAL- 9533, MHL- 946, MSL- 20205, 20210, SRS- 449, కాశీబుగ్గ(4435)- MAL- 11505, 11509, మడికొండ(5061)- MAL- 1397, 1439, 1471, SRS- 84, వరంగల్-హనంకొండ-Ngos కాలనీ(2780)- MAL- 8629, 8820, వరంగల్-స్టేషన్ రోడ్(2241)- MAL- 10891, 10892, 10983, 10993, 11142, 11316, 11318, 11320, SBS- 26, SRS- 258, 281, వరంగల్-అండర్ బ్రిడ్జ్ రోడ్(2253)- MAL- 14668, 15320, 15347,

మొదటి వేలం తేదీ : 13.03.2026, 05:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, బిల్డింగ్ నెం.11, 1వ అంతస్థు, ఎస్.ఆర్. తనిఖీ బంగ్లా, ఎస్.హెచ్ రోడ్ నెం.7, మంచిర్యాల, (మంచిర్యాల తాలూకా). | 2వ వేలం తేదీ : 20.03.2026, 01:00PM, వేలం చిరునామా : భవంతి నెంబరు 11, మొదటి అంతస్థు, తనిఖీ బంగ్లా దగ్గర, ఎస్.హెచ్ రోడ్డు, జిల్లా:- మంచిర్యాల, 504208, (మంచిర్యాల జిల్లా). మంచిర్యాల్-ఇన్స్పెక్షన్ బంగ్లా(3594)- MAL- 10688, 10867, MHP- 330, SRS- 508, 672, మంచిర్యాల్(2488)- MDL- 616, SRS- 469, 535, 598, నస్పూర్(4986)- MAL- 1926, SRS- 120,

మొదటి వేలం తేదీ : 06.03.2026, 12:30PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెంబరు 6-4-88, 1వ అంతస్థు, వెంకటేశ్వర సదన్, గణేష్ బస్తీ, (బద్రాద్రి కొత్తగూడెం తాలూకా). | 2వ వేలం తేదీ : 25.03.2026, 04:00PM, వేలం చిరునామా : హెచ్.నో 6-4-88 1స్ట్ ఫ్లోర్ వెంకటేశ్వర సదన్ గణేశ్ బస్తీ, డిస్ట్:-కొత్తగూడెం ,507101, (బద్రాద్రి కొత్తగూడెం డిస్ట్రిక్ట్). కొత్తగూడెం-బర్లిపేట్(4357)- SBS- 19, SRS- 241, కొత్తగూడెం(1627)- SRS- 173, ఎల్లందు(3435)- MAL- 22059, 22070, 22969,

మొదటి వేలం తేదీ : 11.03.2026, 09:30AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెంబరు. 15/155/2, మేడమీద, వెమ్సూర్ రోడ్డు, బస్టాండ్ ఎదురుగా, (సతుపల్లి తాలూకా). | 2వ వేలం తేదీ : 25.03.2026, 02:00PM, వేలం చిరునామా : H.No-8-2-162, ఓల్డ్ లిక్ పక్కన, వైరా రోడ్డు, జిల్లా:-ఖమ్మం, 507001, (ఖమ్మం జిల్లా). సతుపల్లి(3138)- MAL- 9362, SRS- 176, 307, 319,

మొదటి వేలం తేదీ : 10.03.2026, 12:30PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం: 1-7, ఆర్.వి - కాంప్లెక్స్, వైరా రోడ్డు, మధీరా 08749-273055, (మధిరా తాలూకా). | 2వ వేలం తేదీ : 25.03.2026, 02:00PM, వేలం చిరునామా : H.No-8-2-162, ఓల్డ్ లిక్ పక్కన, వైరా రోడ్డు, జిల్లా:-ఖమ్మం, 507001, (ఖమ్మం జిల్లా). మధిర(2311)- MAL- 9007, MHL- 484, SRS- 281, 297, 308, 315,

మొదటి వేలం తేదీ : 06.03.2026, 09:30AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం:7-64,1వ అంతస్థు, భద్ర చలం రోడ్డు, అశ్వరావుపేట, (అశ్వరావుపేట తాలూకా). | 2వ వేలం తేదీ : 25.03.2026, 04:00PM, వేలం చిరునామా : హెచ్.నో 6-4-88 1స్ట్ ఫ్లోర్ వెంకటేశ్వర సదన్ గణేశ్ బస్తీ, డిస్ట్:-కొత్తగూడెం ,507101, (బద్రాద్రి కొత్తగూడెం డిస్ట్రిక్ట్). అస్వరావుపేట(3279)- MAL- 9487, MBL- 1911,

మొదటి వేలం తేదీ : 17.03.2026, 09:30AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, H.No.1-107/6B, ఫస్ట్ ఫ్లోర్, మెయిన్ రోడ్డు, ఎదురుగా: స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్, నర్సంపేట, (నర్సంపేట తాలూకా). | 2వ వేలం తేదీ : 23.03.2026, 10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 8-7-152 నుండి 158, మొదటి అంతస్థు, సునీల్ థియేటర్ పక్కన, స్టేషన్ రోడ్డు., (వరంగల్ జిల్లా). నర్సంపేట్(3997)- SRS- 370,

మొదటి వేలం తేదీ : 09.03.2026, 12:30PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, H.No.12-299/1, 1వ అంతస్థు, వరంగల్ మెయిన్ రోడ్డు, హుజూరాబాద్, (హుజూరాబాద్ తాలూకా). | 2వ వేలం తేదీ : 20.03.2026, 10:00AM, వేలం చిరునామా : H.No.3-1-879 నుండి 884 మొదటి అంతస్థు, Cvrn రోడ్డు, జిల్లా:-కరీంనగర్, 505001, (కరీం నగర్ జిల్లా). హుజురాబాద్(2936)- MAL- 14629, MDL- 415, MSL- 17115, జమ్మికుంట(4044)- SRS- 501, 556,

మొదటి వేలం తేదీ : 07.03.2026, 12:30PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, హెచ్.నెం.11-6 ఫస్ట్ ఫ్లోర్, పోలీస్ స్టేషన్ ఎదురుగా, రాజీవ్ చౌరస్థ, (పాలకుర్తి తాలూకా). | 2వ వేలం తేదీ : 24.03.2026, 10:00AM, వేలం చిరునామా : H.No.2-9-43/1, బస్ స్టాండ్ రోడ్డు, ఎదురుగా:ICICI బ్యాంక్, జిల్లా:-జనగావ్, 506167, (జంగాన్ జిల్లా). పాలకుర్తి(5037)- SRS- 208,

మొదటి వేలం తేదీ : 16.03.2026, 09:30AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, Hno 1-114/A/1, సాయిబాబా థిట్రే రోడ్డు, (హుజూర్ నగర్ – (Te) తాలూకా). | 2వ వేలం తేదీ : 24.03.2026, 02:00PM, వేలం చిరునామా : H.No.1-4-249/154/D,D1,E&F, శివ సాయి కాంప్లెక్స్, కుడకుడా రోడ్డు, జిల్లా:-సూర్యాపేట,508213, (సూర్యాపేట జిల్లా). హుజూర్ నగర్(4788)- MAL- 2992, 3173, MSL- 2717, 2739, నేరేడుచర్ల(4479)- SRS- 337,

మొదటి వేలం తేదీ : 13.03.2026, 12:30PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, Hno: 2-90/9, రాగవుల నగర్, బస్టాండ్ దగ్గర, (మంథని తాలూకా). | 2వ వేలం తేదీ : 20.03.2026, 12:00PM, వేలం చిరునామా : H.No.3-1-94, మస్జిద్ చార్ రస్తా, జిల్లా:-పెద్దపల్లి, 505172, (పెద్దపల్లి జిల్లా). మంథని(4837)- MAL- 2386, SRS- 194,

మొదటి వేలం తేదీ : 17.03.2026, 12:30PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, H-No:2-132 నుండి 2-137, ఎదురుగా: నగర పంచాయితీ, మెయిన్ రోడ్డు పార్కల్, (పార్కల్ తాలూకా). | 2వ వేలం తేదీ : 23.03.2026, 10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 8-7-152 నుండి 158, మొదటి అంతస్థు, సునీల్ థియేటర్ పక్కన, స్టేషన్ రోడ్డు., (వరంగల్ జిల్లా). పర్కల్(3371)- MAL- 18743, 19335, SRS- 321, 325,

మొదటి వేలం తేదీ : 18.03.2026, 05:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, సర్వే నెం.611 బ్లాక్ నెంబరు 5 (గ్రౌండ్ ఫ్లోర్),, (మోత్తుకూరు తాలూకా). | 2వ వేలం తేదీ : 24.03.2026, 11:00AM, వేలం చిరునామా : 1-4-291/A, థానగర్, ఎదురుగా: ఏరియా హాస్పిటల్ భోంగిరి, నల్గొండ-యాదాద్రి భువనగిరి (జిల్లా) (పిన్:508116), (యాదాద్రి భువనగిరి జిల్లా). మోత్కూర్(4301)- ZIP- 29,

మొదటి వేలం తేదీ : 16.03.2026, 05:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్ Hno-10-251/3, ఎదురుగా:- బస్ స్టేషన్, ముల్కనూర్ (గ్రామం), భీమదేవరపల్లి (MDL) వరంగల్ అర్బన్ డిస్ట్రిక్ట్, పిన్ - -505 471, తెలంగాణ., (భీమదేవరపల్లి తాలూకా). | 2వ వేలం తేదీ : 123.03.2026, 10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 8-7-152 నుండి 158, మొదటి అంతస్థు, సునీల్ థియేటర్ పక్కన, స్టేషన్ రోడ్డు., (వరంగల్ జిల్లా). ముల్కనూర్(5135)- MAL- 681, 833, MSL- 423,

గమనిక:- వేలం వేసే తేదీ (05.03.2026) కి ముందు కస్టమర్ గోల్డ్ ఆభరణాలను విడుదల చేయవచ్చు.
గమనిక:- గుర్తింపు కార్డ్/పాన్ (PAN) కార్డ్ నం./జీఎస్టీ సర్టిఫికెట్ ను సమర్పించ వలసిందిగా బిడ్డర్స్ కు అభ్యర్థన చేయబడింది.
(రిజిస్టర్డ్ డీలర్స్ అయిన సందర్భం లో) విజయవంతులైన బిడ్డర్స్ పూర్తి వేలం మొత్తాన్ని RTGS ద్వారా బదిలీ చేయాలి

Place : వరంగల్
Date : 27.02.2026

For Muthoot Finance,
M/s. SSR & Co., Law Associates, 1-19-72/1/2, Rukminipuri Colony, Behind Spencers, ECIL Post, Hyderabad - 62

# వెలుగుమట్ల నెత్తుటి గాయం..

## ఆ 31 ఎకరాల రాబందులెవరు?

**ఖాకీల బూట్ల కింద నలిగిన పేదవాడి సొంతింటి కల..**
**కూలిన గోడల కింద పేదవాడి కష్టార్జితం.. శిథిలాల సాక్షిగా ఉప్పొంగుతున్న కన్నీటి సంద్రం**
**రికార్డుల్లో 62 ఎకరాల భూదాన భూమి.. అధికారులు కూల్చింది 31 ఎకరాల్లోనే!**
**మిగిలిన సగం భూమి ఎవరి కడుపులోకి?**
**ఆ ఫైళ్లను తొక్కిపెడుతున్న అదృశ్య హస్తం ఎవరిది?**
**విప్లవం ముసుగులో పేదల రక్తం తాగిన నకిలీ కామ్రేడ్లు.. రూ.10 కోట్ల భారీ దోపిడీ**





**ఖమ్మం, ఫిబ్రవరి 26(నినాదం ):**

అర్ధరాత్రి పన్నెండు గంటల సమయం. లోకం గాఢ నిద్రలో ఉంది. కానీ, ఆ నిరుపేదలకు మాత్రం ఆ రాత్రి కాళరాత్రిగా మారింది. కరెంట్ సరఫరా నిలిపివేశారు. చిమ్మచీకటిని చీల్చుకుంటూ కర్కశమైన జనరేటర్ల వెలుగులు.. వేలాది పోలీసుల బూట్ల చప్పుళ్లు.. ఆ వెంటనే గుండెల్ని దడదడలాడిస్తూ దూసుకొచ్చిన రాక్షస యంత్రాలు! "అయ్యా.. నా బిడ్డ పాలు తాగుతున్నాడయ్యా.. ఒక్క నిమిషం ఆగుండయ్యా.." అంటూ ఓ తల్లి పెట్టిన ఆక్రందన ఆ బుల్డోజర్ల రణగొణధ్వనుల్లో కలిసిపోయింది. "అన్నా.. అప్పు చేసి కట్టుకున్న ఇల్లన్నా.. రేకులు తెచ్చుకోడానికి నా పెళ్లాం పుస్తెల తాడు కుదవబెట్టానన్నా.. కూలగొట్టకండన్నా.." అంటూ ఓ వృద్ధుడు పోలీసుల కాళ్లపై పడి ఏడ్చినా ఆ ఖాకీ హృదయాలు కరగలేదు. కళ్లెదుటే.. పేదవాడు రక్తం ధారపోసి కట్టుకున్న ఇటుక గోడలు పేకమేడల్లా నేలమట్టం అవుతుంటే, ఆ శిథిలాల కింద వారి బతుకులు కూడా సర్వనాశనం అయిపోయాయి. ఖమ్మం నూతన కలెక్టరేట్ వెనుక ఉన్న 'వెలుగుమట్ల' (వినోబా నగర్) గుట్టల సాక్షిగా వందలాది నిరుపేద కుటుంబాలు పడుతున్న గుండెకోత ఇది. దశాబ్దాలుగా సాగుతున్న కబ్జా పర్వంలో, ఏ పాపం ఎరుగని అమాయకులు బలైపోయిన మహా విషాదం ఇది.

**గుండెల్ని పిండేస్తున్న దృశ్యాలు.. ఆకాశమే పైకప్పుగా!**

వెలుగుమట్ల గుట్టల వైపు అడుగు వేస్తే ఇప్పుడు పసిపిల్లల ఆకలి కేకలు, తల్లుల ఆర్తనాదాలు మాత్రమే వినిపిస్తున్నాయి. "మాకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తారని కాంగ్రెస్ కు ఓటేస్తే.. ఉన్న రేకుల ఇల్లు కూడా కూలగొట్టి మమ్మల్ని రోడ్డుపాలు చేశారయ్యా" అంటూ ఛాతీ బాదుకుంటూ ఏడుస్తున్న మహిళల దృశ్యాలు శిలా హృదయాలను సైతం కరిగిస్తున్నాయి. ఇంట్లో ఉన్న కొద్దిపాటి బియ్యం, నిత్యావసరాలు, పిల్లల పుస్తకాలు ఆ మట్టిపాలు అయిపోయాయి. పదేళ్లుగా అక్కడే ఉంటూ.. ఆ మట్టితో పేగుబంధం పెంచుకున్న ఆ బడుగుజీవులు.. నేడు తాగడానికి గుక్కెడు నీళ్లు లేక, కడుపులోకి ముద్ద వెళ్లక ఆరుబయట చెట్ల కింద పడుతున్న నరకయాతన వర్ణనాతీతం. దేవుడా.. ఇంతటి కష్టం పగవాడికి కూడా రాకూడదు అనిపించేలా ఉందా వాతావరణం.

**ది గ్రేట్ మిస్టరీ: ఆ 31 ఎకరాలు ఏ బడాబాబుల గడీల్లోకి వెళ్లాయి?**

ఈ కన్నీటి వెనుక ఓ మహా కుట్ర దాగుంది. ఇక్కడే అసలు కుంభకోణం, కళ్లు బైర్లు కమ్మే నిజం ఉంది. 1953లో ఆచార్య వినోబా భావే భూదాన ఉద్యమ స్ఫూర్తితో, దాతలు నిరుపేదల కోసం వెలుగుమట్ల రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్లు 147, 148, 149లో ఇచ్చిన భూమి రికార్డుల ప్రకారం 62.7 ఎకరాలు! ఖమ్మం కొత్త కలెక్టరేట్ రాకతో ఈ భూమికి అమాంతం రెక్కలొచ్చాయి. ప్రస్తుతం ఇక్కడ గజం లక్ష రూపాయలు (ఎకరం సుమారు రూ.10 కోట్లు) పలుకుతోంది. అంటే మొత్తం భూమి విలువ రూ.600 కోట్లకు పైమాటే!

అయితే, జిల్లా యంత్రాంగం ఇప్పుడు బుల్డోజర్లు ఎక్కించి కూల్చింది కేవలం 31 ఎకరాల్లోనే! మరి ఆ మిగిలిన 31 ఎకరాలు ఏమయ్యాయి? దానికి రెక్కలొచ్చి ఎగిరిపోయిందా? లేక కాగితాల్లోనే కనుమరుగైందా? ఏ బడా కాంట్రాక్టర్ల కడుపులోకి ఆ భూమి వెళ్లింది? ఏ నాయకుడి బినామీల పేర్ల మీదకు ఆ రికార్డులు మారాయి? ఎందుకు ఆ ఫైళ్లను ప్రభుత్వం సీక్రెట్ గా ఉంచుతోంది? పేదవాడి రేకుల ఇంటిని దౌర్జన్యంగా కూల్చిన యంత్రాంగానికి.. ఆ 31 ఎకరాలను మింగేసిన పెద్దల బంగళాలు, ఫామ్ హౌస్ లు కనిపించడం లేదా? పేదవాడిపై ఒక న్యాయం.. కోటీశ్వరుడిపై ఇంకో న్యాయమా? అని పౌరసమాజం సూటిగా ప్రశ్నిస్తోంది.

**ఎర్రజెండా మాటున నెత్తుటి దందా..**
**దళారుల రాక్షసత్వం!**

ఈ అమాయక పేదలు ఏ పాపం ఎరుగరు. వారంతట వారు వచ్చి ఆ భూమిని ఆక్రమించలేదు. 2014 నుంచి ఎర్రజెండా ముసుగులో విప్లవ పార్టీల పేర్లు చెబుతూ వచ్చిన కొందరు నకిలీ కామ్రేడ్లు, దళారులు ఈ పేదలకు ఆశలు కల్పించారు. "మేమున్నాం.. మీ పక్షాన పోరాడుతాం.. భూదాన్ బోర్డు నుంచి పట్టాలు ఇప్పిస్తాం" అని నమ్మించారు. నిలువ నీడ లేని ఆ బడుగుజీవులు వారి మాటలు గుడ్డిగా నమ్మారు. గూడు దొరుకుతుందన్న ఆశతో ఒక్కో కుటుంబం నుంచి 50 వేల నుంచి రెండు లక్షల వరకు వసూలు చేశారు. అలా 600 కుటుంబాల నుంచి సుమారు 10 కోట్ల రూపాయల పేదవాడి రక్తాన్ని జలగల్లా పీల్చేశారు. నేడు పోలీసుల లాఠీ దెబ్బలు తింటూ పేదలు రోడ్డున పడితే.. ఆ వసూల్ రాజాలు మాత్రం పత్తా లేకుండా పోయారు. విప్లవం పేరుతో సాగిన ఈ కాసుల వేట ఇప్పుడు ప్రపంచం మొత్తానికి తెలిసినా.. ఆ అసలు దోషులను పట్టుకుని జైలుకు పంపడంలో పోలీసు యంత్రాంగం ఎందుకు మీనమేషాలు లెక్కిస్తోంది?

**పాలకుల**
**పాపం.. మధ్యవర్తుల దందా!**

గత పదేళ్లుగా ఈ ఆక్రమణలు జరుగుతున్నా నాటి పాలకులు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం, స్థలాల మాఫియాకు వత్తాసు పలుకుతూ చూసీచూడనట్లు వదిలేశారు. ఆ నిర్లక్ష్యం కారణంగానే గుడిసెల స్థానంలో పక్కా భవనాలు వెలిశాయి. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే, పాత వారిని గెంటేసి, కొత్తగా తమ అనుచరులకు ఇళ్ల స్థలాలు ఇప్పించుకునేందుకు కొందరు బ్రోకర్లు మళ్లీ తెరపైకి వచ్చారు. ఈ రాజకీయ చదరంగంలో అమాయక సామాన్యుడు మాత్రం బలిపశువు అయ్యాడు. బీజేపీ, బీఆర్ఎస్, సీపీఐ(ఎంఎల్) తదితర ప్రతిపక్షాలు పేదల పక్షాన నిలబడి ఆందోళన చేస్తున్నా.. ప్రభుత్వ పెద్దలు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.

కోర్టు ఆదేశాల పేరుతో రూ.250 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడామని జిల్లా యంత్రాంగం చంకలు గుద్దుకోవచ్చు. కానీ.. బతికుండగానే పేదవాడి బతుకును సమాధి చేసిన ఆ పాపం ఊరికే పోదు. న్యాయం చేయాల్సింది పోయి, గూడు లాక్కుని గాలికి వదిలేసిన ప్రభుత్వ తీరు మానవత్వానికే మాయని మచ్చ. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే.. ముందుగా మాయమైన ఆ 31 ఎకరాల బాగోతాన్ని బయటపెట్టి దోషులను, వారి బినామీలను జైలుకు పంపాలి. అమాయకులను మోసం చేసిన దళారుల ఆస్తులు జప్తు చేసి పేదలకు వారి కష్టార్జితాన్ని తిరిగి ఇప్పించాలి. సర్వస్వం కోల్పోయి, కన్నీరే అన్నంగా తింటూ రోడ్డున పడ్డ ఆ అభాగ్య కుటుంబాలకు తక్షణమే డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేసి ఆదుకోవాలి. లేనిపక్షంలో, ఆ పసిపిల్లల ఆకలి కేకలు, ఆ తల్లుల కన్నీటి ఉసురు.. ఈ ప్రభుత్వ పునాదులను దహించివేయడం తథ్యం! ఖమ్మం వెలుగుమట్ల గుట్టల్లో రగులుతున్న ఈ కార్చిచ్చు రేపు రాష్ట్రవ్యాప్తంగా వ్యాపించకముందే పాలకులు కళ్లు తెరవాలి!



# అవసరమైతే నేనే వస్తా...


## సిసిపల్లి శివాజీ విగ్రహావిష్కరణపై బండి సంజయ్ భరోసా

**కోహెడ, ఫిబ్రవరి 26 (నినాదం) :**

కోహెడ మండలం సిసిపల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణకు అధికారులు అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపిస్తూ మండల బీజేపీ నాయకులు, అరే క్షత్రియ సంఘం ప్రతినిధులు గురువారం కేంద్రమంత్రి బండి సంజయ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.చెంచెల్ చెర్వుపల్లి గ్రామంలో పార్టీలకు అతీతంగా అరే క్షత్రియులు మెయిన్‌రోడ్డుపై ఎలాంటి ఆటంకాలు లేకుండా విగ్రహాన్ని ఏర్పాటు చేసి జయంతి రోజున ఆవిష్కరించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నప్పటికీ, ఇతర మహనీయుల విగ్రహాలకు లేని విధంగా 2013 ఫిబ్రవరి 18 సుప్రీంకోర్టు మార్గదర్శకాలను చూపుతూ అధికారులు నోటీసులు జారీ చేసి కార్యక్రమాన్ని అడ్డుకుంటున్నారని నాయకులు కేంద్ర మంత్రికి వివరించారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ మహనీయుల విగ్రహాల ఏర్పాటులో అధికారులు, ప్రజాప్రతినిధులు రాజకీయాలకు అతీతంగా గౌరవంతో వ్యవహరించి సహకరించాల్సిందిగా సూచించినట్లు తెలిపారు. అవసరమైతే తానే సిసిపల్లి గ్రామానికి వచ్చి ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటానని భరోసా ఇచ్చినట్లు నాయకులు వెల్లడించారు.ఇప్పటివరకు మండలంలోని అనేక చోట్ల ప్రభుత్వ అనుమతులు లేకుండానే విగ్రహాలు ఏర్పాటు చేసినట్లు, అదే విధంగా ఈ విగ్రహావిష్కరణకు కూడా అనుమతి ఇవ్వాలని ఖమ్మం వెంకటేశం, జాలిగం రమేష్ కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఖమ్మం వెంకటేశం, మండల అధ్యక్షుడు జాలిగం రమేష్, మైసంపల్లి సర్పంచ్ పకీడే సంపత్, విజయ్‌నగర్ కాలనీ సర్పంచ్ కాతం అమూల్యరాజశేఖర్ రెడ్డి, టికెపి మాజీ సర్పంచ్ మ్యాకాల చంద్రశేఖర్ రెడ్డి, కోహెడ మొదటి వార్డు సభ్యుడు కట్ట ప్రవీణ్, సిసిపల్లి బూత్ అధ్యక్షుడు తిమ్మాపురం శ్రీనివాస్, అరే క్షత్రియ సంఘం అధ్యక్షుడు కొల్లూరు పెంటయ్య, గౌరవ అధ్యక్షుడు ఒజ్జపల్లి శ్రీనివాస్, కందిగాయ చందర్ రావు, చీమలపాటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ కాంగ్రెస్ ఇంచార్జ్ శ్రీహరి రావును కలిసిన

# నూతన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్



**నిర్మల్ ప్రతినిధి, ఫిబ్రవరి 26.(నినాదం):**

నిర్మల్ నియోజకవర్గ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. నిర్మల్ మున్సిపాలిటీకి నూతనంగా ఎన్నికైన చైర్మన్ అప్పుల కావ్య గణేష్ చక్రవర్తి మరియు వైస్ చైర్మన్ గారు ఈరోజు నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ కూచాడి శ్రీహరి రావు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీ సందర్భంగా, నూతన చైర్మన్ ,వైస్ చైర్మన్లు శ్రీహరి రావు ని శాలువాతో కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు. నియోజకవర్గ అభివృద్ధిలో ఆయన చూపిస్తున్న చొరవను, అందిస్తున్న మద్దతును ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఈ మర్యాదపూర్వక సమావేశం కేవలం పలకరింపులకే పరిమితం కాకుండా, పట్టణ అభివృద్ధిపై లోతైన చర్చకు వేదికైంది. ముఖ్యంగా నిర్మల్ పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు, ప్రజా సమస్యల పరిష్కారానికి పాలకవర్గం మరియు పార్టీ యంత్రాంగం సమన్వయంతో ముందుకు సాగాలని నిర్ణయించుకున్నారు. నిర్మల్ పట్టణ సర్వతోముఖాభివృద్ధికి అందరూ ఒకే తాటిపై ఉండి, ఐక్యంగా కృషి చేయాలని ఈ సందర్భంగా శ్రీహరి రావు వారికి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొని నూతన పాలకవర్గానికి తమ మద్దతును ప్రకటించారు.

# మమతా బెనర్జీ కళ్లు తెరవాలి !

బెంగాల్లో సర్ ప్రక్రియపై అభ్యంతరాలు వ్యక్తం కావడంతో అక్కడ జ్యుడిషియల్ అధికారుల అజమాయిషీలో జరగాలని ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతోపాటే సర్ ప్రక్రియను అడ్డుకోరాదని మమతా బనర్జీకి సుప్రీం గట్టిగానే సూచించింది. నిజానికి సర్ ప్రక్రియ ద్వారా ఓట్లను సంస్కరించడం అవసరమే. తమిళనాట లక్షల్లో ఓట్లు తొలగించారు. గుజరాత్‌లోనూ తొలగించారు. ఇప్పుడు దక్షిణాదిలో కూడా సర్ ప్రక్రియ కొనసాగనుంది. ఈ క్రమంలో ఓట్లు తొలగింపు వల్ల ఎవరైనా తమ ఓటు నిజంగానే కోల్పోతే వారి పక్షాన ప్రభుత్వం పోరాడాలి. అంతే తప్ప అడ్డుకోవడం సరికాదు. ఇదేదో రాజ్యాంగ విఘాతం కలిగించారన్న రీతిలో ప్రచారం చేయడం విపక్షాలకు తగదు. ఎన్నికల కమిషన్ ఏం చేసినా, ఎలా చేసినా విమర్శించే విపక్ష స్థానంలో ఉన్న కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, డిఎంకెపార్టీలు తీవ్రంగా అడ్డుపడు తున్నాయి. బ్యాలెట్ బాక్స్ లతో ఓటింగ్ విధానం ఎలక్ట్రానిక్ ఓటింగ్ పద్ధతికి మారాక కొన్ని ఎన్ని కల వరకూ బాగా నడిచిందని ప్రశంసలు ఇచ్చిన పార్టీలు ఇప్పుడు ఆ విధానం వల్ల తమకు నష్టం వాటిల్లుతోందని ఘోషిస్తున్నాయి. పార్టీ ఏదైనా తమకు ఓటింగ్ అనుకూలంగా రాకపోయి ఓటమిపాలైతే ఎలక్ట్రానిక్ ఓటింగ్ ప్రక్రి యలో లోటుపాట్లు ఉన్నందునే తాము ఓడిపోయామని విమర్శలు గుప్పిస్తున్నారు. విపక్ష పార్టీలు తమ స్థానాలు మారినా విమర్శలకు వెనుకాడడం లేదు. 'సర' పేరెత్తితేనే విపక్షాల్లో అదీ అతి ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ అపచారం జరిగిందని అంటున్నారు. ఇలా కాకుండా ఎక్కడైనా ఓట్ల తొలగింపుతో ఎవరైనా నష్టపోతే దానిని ఆధారంగా చేసుకుని పోరాడాలి. కానీ మొత్తం ప్రక్రియనే వ్యతిరేకించడం ద్వారా రాజ్యాంగాన్ని తృణీకరిస్తున్నాయని గుర్తించాలి. సుప్రీం ఇచ్చిన ఆదేశాలు లేదా సూచనలు ఆయా రాజకీయ పార్టీలకు కనువిప్పు కావాలి. ఇంకా సర్ ప్రక్రియను అప్రతిష్టపాలు చేయాలనే ఆలోచన నుంచి రాజకీయ పార్టీలు బయటపడాలి. ఎన్నికల కమిషన్ పై సవాల్ చేసిన కాంగ్రెస్ పార్టీ ఓట్ చోరీపై తమ నిరసన ధ్వనులను పెంచుతున్నాయి. ఒకపక్క ఎన్నికల కమిషన్ త్వరలో ఎన్నికలు జరిగే పశ్చిమబెంగాల్, తమిళ నాడు, కేరళ వంటి రాష్ట్రాలలో ఓటర్ల జాబితా విస్తృత సవరణ (సర్) కార్యక్రమాన్ని చేపట్టగా కాంగ్రెస్ అధ్యక్షు డు రాహుల్గాంధీ, 'ఓట్ చోరీ' ప్రచార కార్యక్రమాన్ని బహుళ ప్రచారం చేస్తున్నారు. బీహార్ ఎన్నికల్లో చతికిలపడినా ఓటరు జాబితా విషయంలో రాజీ పడేది లేదనే ధోరణిలో ముందుకు కదులుతున్నారు. బీహార్లో 'సర' కార్యక్రమం చేపట్టినప్పుడు ఎన్నికల కమిషన్ను కాంగ్రెస్ పార్టీ విపరీ తంగా ఆరోపణలు గుప్పించింది. ఎన్నికల కమిషన్ తన ధోరణిలో తనప్రణాళిక ప్రకారం ఓటరు జాబితా సవరణ కార్యక్రమం చేపట్టింది. ఎన్నికలు సజావుగానే నడిపించింది. బీహార్లో అప్పటికే అధికారంలో ఉన్న పార్టీకే ప్రజలు పట్టం కట్టారు. అంటే విపక్షాల అభ్యంతరాలు ఎవరినీ కదిలించలేదన్నది సుస్పష్టం. అయినా కాంగ్రెస్ తదితర పక్షాలు తాము పట్టిన కుందేటికి మూడే కాళ్లన్న ధోరణిలో తమ పిడివాదంతో విమర్శలు గుప్పిస్తున్నాయి. ఓటు దొంగల కబంధ హస్తాల నుంచి భారత ప్రజాస్వామ్యాన్ని రక్షించే నినాదంతో కాంగ్రెస్ సంతకాల సేకరణ చేస్తోంది. బీహార్ ఫలితాల తర్వాత కాంగ్రెస్ పార్టీ తన ఆలోచనలో మార్పు తెచ్చుకోగలదని అందరూ భావించారు. కానీ అలా జరుగలేదు. కనీసం ఆది నుంచీ ఒకే మాటమీద వ్యవహారాన్ని నడిపిస్తున్నారు. బోగస్ ఓట్లను చేర్చడం, విపక్ష అనుకూల ఓటర్లను తొలగించడం, ఓటర్ల జాబితాలో అవకతవకలకు పాల్పడడం వంటివి ఎన్నికల కమిషన్ భారతీయ జనతా పార్టీలు కలిసికట్టుగా వ్యవహరిస్తున్నాయన్నది కాంగ్రెస్ ఆరోపణలు. బిజెపి ఓటర్లకు ఆయా నియోజక వర్గాల్లో నగదు పంచుతున్నా చర్యలు తీసుకోకుండా, ఇసి సహకరిస్తోందని విపక్షాలు గట్టిగా నమ్ముతున్నాయి. తాజాగా పశ్చిమ బెంగాల్లో ఓటర్ల జాబితా సవరణ మొదలైంది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా ఎన్నికల కమిషన్పై రుసరుసలాడుతున్నారు. దేశవ్యాప్తంగా ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఒక ఉద్దేశపూర్వక కుట్రగా అభివర్ణించారు. బీహార్ లో 'సర' అమలులో విజయవంతమైన కార్యక్రమంగా రూపొందించి దేశవ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాన్ని చేప ట్టేందుకు ఇసి నిర్ణయం తీసుకుందంటే అది ఎంతోమంచి కార్యక్రమమేననుకోవాలి. అయినా బిజెపియేతర ఇండియా కూటమిలు ప్రధానపక్షమైన కాంగ్రెసఎన్నికల కమిషన్ వివవరణలను ఆకళింపు చేసుకోలేకపోయింది. దానికితోడు దేశవ్యాప్త 'సర' విచారణ కోసం నియమితులైన 16మంది బిఎలఎలు ఒత్తిడి వల్లనే మరణించారన్న వార్తలను ఆసరాగా చేసుకుని ఇసి ఒత్తిడిలపై కాంగ్రెస్ ధ్వజమెత్తింది. పశ్చిమ బంగలోని ధులగోరి, బిరాటి, న్యూటేన్ ఘుసురి వంటి ప్రాంతాల్లో ఎక్కువగా ఉండే బంగ్లా దేశీయులు ఓటర్ల జాబితా ఏరివేతలో తగు పత్రాలు చూపలేక అక్రమంగా వలస వచ్చినట్లు తేలినవారంతా ఇప్పుడు బంగ్లాదేశ్ దారిపట్టారు. ఇప్పుడీ కార్యక్రమం వలన పశ్చిమ బెంగాల్లో సంక్లిష్ట పరిస్థితులేర్పడ్డా యి. బంగ్లాదేశ్ నుంచి వచ్చి బెంగాల్లో ఉండేవారి పత్రా లను చూసే పనిని బిఎస్ఎఫ్ జవాన్లకు అప్పగించారు. వెనక్కివెళ్లే సమయంలోనూ వీరే వారిపత్రాలను పరిశీ లించి పోలీసులకు పంపాల్సి ఉంటుంది. ఈ పక్రియ ఎంతో కష్టమైనది. సుదీర్ఘమైనది. బంగ్లాదేశీయుల రివర్స్ మైగ్రే షన్తో బెంగాల్ పోలీసులు సతమత మవుతున్నారు. సరైన పత్రాలు లేనివారిని నిర్బంధించి జైల్లోపెట్టే పరిస్థితి ఉంది. నిజానికి బంగ్లాదేశీయులు పశ్చిమ బెంగాల్లో ప్రవేశించిన ప్పుడు దళారీల ద్వారా ఆధార్ కార్డులు రేషన్ కార్డులు, ఓటరు ఐడీలతో ప్రవేశించారు. ఇప్పుడు అలాంటి ఎన్నీ బయటపడి పత్రాలన్నీ నకిలీవని తేలుతున్నందున మమతా బెనర్జీ సిగ్గుపడాలి.

సంపాదకీయం

# పెన్షన్ల హామీ గుదిబండ కానుందా?

## పెన్షన్ల హామీ గుదిబండ కానుందా?
## పెంచితే ఖజానాపై బారీగా భారం
## పెంచకుంటే విపక్షాల నుంచి విమర్శలు
## మల్లగుల్లాలు పడుతున్న అధికార పక్షం

**హైదరాబాద్,ఫిబ్రవరి26(నినాదం):** ఆరు గ్యారెంటీలు, పెన్షన్ల పెంపు, తులం బంగారంపై విపక్ష బిఆరఎస్ ఎక్కడిక్కడ నిలదీస్తోంది. దీనికితోడు వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో సర్కార్‌ను నిలదీసేందుకు సన్నద్ధం అవుతోంది. బడ్జెట్ లెక్కలు వేసుకుంటున్న ప్రభుత్వం ఈ మొత్తాలకు మరింత వెచ్చించాలంటే జంకుతోంది. ఇప్పటికే వేలకోట్లు అప్పులకు గాను వడ్డీలు చెల్లిస్తోంది. 2024 సామాజిక సర్వే లెక్కల ప్రకారం ప్రస్తుతం 42.7 లక్షల మందికి పింఛను అందుతోంది. ఇందుకోసం ప్రతి నెలా రూ.950 కోట్ల వరకు ఖర్చవుతోంది. ఈ పింఛన్‌ను ప్రస్తుతానికి రూ.500 చొప్పున పెంచితే.. నెలకు సుమారు రూ.210 కోట్లు అదనంగా అవసరమవుతాయి. అంటే ఏడాదికి రూ.2500 కోట్లకు పైగా భారం ప్రభుత్వంపై పడనుంది. దీనిపై తుది నిర్ణయానికి వచ్చాక బ్జడెట్‌లో కూడా ప్రస్తావించే అవకాశాలున్నాయి. తొలి విడతలో పెంచాలని భావిస్తున్న మొత్తాన్ని కూడా కలిపి బ్జడెట్‌లో కేటాయింపులు చేయన్నుట్లు తెలుస్తోంది. కాగా, దివ్యాంగుల పింఛను పొందేవారు తక్కువ సంఖ్యలోనే ఉన్నారని, వీటి వరకు కొంత ఎక్కువ మొత్తం పెంచాలన్న విజ్ఞప్తులు కూడా ఉన్నాయి. అయితే అందరికీ ఒకే విధంగా, సమ స్థాయిలోనే పెంచాలని ప్రభుత్వం ప్రాథమికంగా ఒక అభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. చేయూత ఫించన్లను ఇలా విడతల వారీగా పెంచుతూ ఎన్నికల నాటికి రూ.4 వేలకు తీసుకెళ్లాలన్న యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై ఇప్పటివరకు అధికారుల స్థాయిలో మాత్రం చర్చలు మొదలుకాలేదు. ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకున్నాకే తమకు సమాచారం చేరుతుందని ఉన్నతాధికారి ఒకరు పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చేయూత పథకం కింద ఇస్తున్న పింఛన్‌ను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా.. పింఛను మొత్తాన్ని విడతల వారీగా పెంచాలన్న అభిప్రాయంతో ఉంది. ప్రస్తుతం చేయూత పథకం ద్వారా వృద్ధులు, ఒంటరి మహిళలు, ఎయిడ్స్ రోగులు, డయాలసిస్ రోగులు, చేనేత, గీత కార్మికులు, బీడీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.2016 చొప్పున, దివ్యాంగులకు రూ.4016 చొప్పున పింఛను ఇస్తోంది. కానీ, ఎన్నికల సమయంలో చేయూత పింఛన్‌ను రూ.4 వేలకు, దివ్యాంగుల పింఛన్‌ను రూ.6 వేలకు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఇప్పటికే ఆరు గ్యారంటీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం వంటి హామీలను అమలులోకి తెచ్చిన రేవంత్‌రెడ్డి సర్కారు.. ఇప్పుడు పింఛన్ల పెంపుపై దృష్టి సారించింది. అయితే ఈ హామీని కొంతకాలం ఆగాక నెరవేర్చడమా? లేదంటే ఇప్పటి నుంచే విడతల వారీగా పింఛను పెంచుతూ వెళ్లడమా? అని ఉన్నత స్థాయిలో చర్చ జరిగినట్లు సమాచారం. విడతలవారీగా పెంచితే.. తొలి విడతలో రూ.500 పెంచాలన్న అభిప్రాయంతో ప్రభుత్వం ఉందని తెలుస్తోంది.

# చరమాంకంలో ఎర్రయుద్ధం



లొంగుబాట్లు, ఎదురుకాల్పుల మధ్య క్షీణిస్తున్న మావోయిస్టు ప్రభావం

భారతదేశంలో సాయుధ వామపక్ష ఉద్యమం చరిత్రను పరిశీలిస్తే అది ఒక్కసారిగా ఉద్భవించిన ప్రక్రియ కాదని, దీర్ఘకాలిక సామాజిక–ఆర్థిక అసమానతల నేపథ్యంలో రూపుదిద్దుకున్న రాజకీయ ప్రతిస్పందన అని స్పష్టమవుతుంది. 1967లో పశ్చిమ బెంగాల్‌లోని నక్సల్బరి గ్రామంలో చోటు చేసుకున్న రైతాంగ తిరుగుబాటు ఈ ఉద్యమానికి చిహ్నాత్మక ఆరంభం. భూస్వామ్య దోపిడీ, భూమిలేని కౌలు రైతుల సమస్యలు, అధికార యంత్రాంగం నిర్లక్ష్యం ఈ మూడు అంశాలు కలిసే అక్కడి సంఘటనలకు దారితీశాయి. "భూమి ఎవరిది? దున్నేవారిదే" అనే నినాదం కేవలం రాజకీయ నినాదం కాకుండా, గ్రామీణ భారతదేశంలో దశాబ్దాలుగా పేరుకు పోయిన అసంతృప్తికి ప్రతీకగా నిలిచింది. ఆ చిగురుటాకుల చప్పుడు కొద్ది కాలంలోనే అరణ్య ప్రాంతాల గుండా విస్తరించి, సాయుధ సిద్ధాంతపర ఉద్యమంగా మారింది. 1980ల నాటికి ఆంధ్రప్రదేశ్‌లో పీపుల్స్ వార్ గ్రూప్, బీహార్–ఝార్ఖండ్ ప్రాంతాల్లో మావోయిస్టు కమ్యూనిస్టు సెంటర్ వంటి వర్గాలు గెరిల్లా యుద్ధాన్ని ప్రధాన వ్యూహంగా స్వీకరించాయి. గ్రామీణ ప్రాంతాల్లో 'జనతా కోర్టులు', 'లిబరేటెడ్ జోన్లు' వంటి ప్రయోగాలు ప్రారంభమయ్యాయి. 2004లో పీపుల్స్ వార్ గ్రూప్ మరియు మావోయిస్టు కమ్యూనిస్టు సెంటర్ విలీనం చెంది సి పి ఐ మావోయిస్టు ఏర్పడింది. ఈ విలీనంతో ఉద్యమం ఒకే కేంద్రీకృత నాయకత్వం కిందకి వచ్చింది. పార్టీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన ముప్పాల లక్ష్మణ్ రావు (గణపతి) సిద్ధాంతపరంగా "దీర్ఘకాల ప్రజాయుద్ధం" మార్గాన్ని బలంగా ముందుకు నడిపించారు. ఆయన నాయకత్వంలో దళాలు దండకారణ్యం, బస్తర్ అరణ్యాలు, ఒడిశా–ఛత్తీస్‌గఢ్ సరిహద్దులు, ఆంధ్ర–ఒడిశా బోర్డర్ ప్రాంతాల్లో ప్రభావాన్ని విస్తరించాయి.

2000ల మధ్య నాటికి కేంద్ర హోంశాఖ అంచనాల ప్రకారం దేశంలోని సుమారు 200కు పైగా జిల్లాల్లో మావోయిస్టు ప్రభావం ఉందని పేర్కొనబడింది. 2010 సంవత్సరం ఈ ఉద్యమానికి ఒక కీలక మలుపు. ఛత్తీస్‌గఢ్‌లోని దంతేవాడ దాడిలో 76 మంది భద్రతా సిబ్బంది మరణించడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటన తర్వాత కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు హింసను "అంతర్గత భద్రతకు అతిపెద్ద ముప్పు"గా అధికారికంగా పేర్కొంది. ఇదే సమయంలో సమగ్ర భద్రతా వ్యూహానికి రూపకల్పన జరిగింది. రాష్ట్ర పోలీసు బలగాలు, సి ఆర్ పి ఎఫ్, కోబ్రా కమాండోలు, ప్రత్యేక దళాలు సంయుక్తంగా అరణ్య ప్రాంతాల్లో విస్తృత ఆపరేషన్లు ప్రారంభించాయి. మీడియా వర్గాల్లో "ఆపరేషన్ గ్రీన్ హంట్"గా ప్రాచుర్యం పొందిన చర్యల తరువాత మరింత లక్ష్య సాధనతో సాగిన సమన్వయ ఆపరేషన్లు కొన్ని ప్రాంతాల్లో "ఆపరేషన్ కగార్" పేరుతో కొనసాగాయి.

ఈ ఆపరేషన్ల ప్రధాన లక్ష్యం గెరిల్లా దళాల సరఫరా మార్గాలను తెగదెంపులు చేయడం, అరణ్యాల్లో వారి కదలికలను పరిమితం చేయడం, ఇంటెలిజెన్స్ నెట్వర్క్‌ను బలోపేతం చేయడం. డ్రోన్ పర్యవేక్షణ, శాటిలైట్ కమ్యూనికేషన్, ఆధునిక ఆయుధ సదుపాయాలు భద్రతా బలగాలకు సాంకేతిక ఆధిక్యతను ఇచ్చాయి. ఫలితంగా 2010లో నమోదైన సుమారు 2,000కు పైగా హింసాత్మక ఘటనలు 2022–23 నాటికి 500కు లోపుగా తగ్గినట్లు కేంద్ర గణాంకాలు సూచించాయి. మరణాల సంఖ్య కూడా గణనీయంగా పడిపోయింది. ఇది కేవలం సైనిక విజయమే కాకుండా ఉద్యమ నిర్మాణంలో ఏర్పడిన చీలికల సంకేతం.

లొంగుబాట్లు ఉద్యమ క్షీణతలో కీలక పాత్ర పోషించాయి. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన పునరావాస ప్యాకేజీలు, ఆర్థిక సహాయం, గృహ స్థలాలు, ఉపాధి శిక్షణలు కేడర్లను ఆకర్షించాయి. మధ్యస్థాయి నాయకులు, ఏరియా కమిటీ సభ్యులు కూడా లొంగిపోవడం వల్ల సంఘటిత నిర్మాణం దెబ్బతిన్నది. ఒకప్పుడు అడవుల్లో గెరిల్లా యుద్ధాన్ని నడిపిన నాయకులు ప్రజా ప్రధాన ప్రవాహంలోకి రావడం ఉద్యమానికి మానసిక దెబ్బ. లొంగుబాటు చేసిన పలువురు తమ అనుభవాలను బహిర్గతం చేయడంతో అంతర్గత విభేదాలు, కఠిన నియమాలు, జీవన కష్టాలు వెలుగులోకి వచ్చాయి. ఎదురుకాల్పులు కూడా పెరిగాయి. బస్తర్, సుక్మా, బీజాపూర్ ప్రాంతాల్లో జరిగిన సంయుక్త ఆపరేషన్లలో పలువురు కీలక నాయకులు మృతి చెందారు. అడవుల్లో సురక్షిత ఆశ్రయాల కొరత, స్థానిక మద్దతు తగ్గుదల, ఆర్థిక వనరుల లోపం——ఇవన్నీ కలసి గెరిల్లా వ్యూహాన్ని బలహీన పరిచాయి. ఒకప్పుడు "రెడ్ కారిడార్"గా పేర్కొనబడిన విస్తీర్ణం ఇప్పుడు భౌగోళికంగా సంకుచితమైంది. కేంద్ర హోంశాఖ ప్రకటనల ప్రకారం ప్రభావిత జిల్లాల సంఖ్య 90కు లోపుగా తగ్గింది.

ఈ పరిణామాల్లో గణపతి పాత్ర విశ్లేషణీయ అంశం. 2004 నుంచి దాదాపు పదిహేనేళ్లకు పైగా పార్టీ ప్రధాన కార్యదర్శిగా కొనసాగిన ఆయన సిద్ధాంతపర దిశానిర్దేశం ఉద్యమాన్ని సమన్వయ పరిచింది. అయితే వయసు, ఆరోగ్య సమస్యలు, భద్రతా ఒత్తిడి కారణంగా 2018 తర్వాత ఆయన క్రియాశీలక పాత్ర తగ్గిందని అధికార వర్గాలు సూచించాయి. నాయకత్వ మార్పు, అంతర్గత పునర్వ్యవస్థీకరణ ప్రక్రియలు సాగినట్లు సమాచారం. గణపతి ప్రజా దృష్టికి దూరమవడం ఉద్యమానికి ఒక ప్రతీకాత్మక మలుపు. ఒక యుగం ముగింపు భావన కేడర్లలో కూడా స్పష్టమైందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

అయితే ఉద్యమం పూర్తిగా అంతరించి పోయిందని చెప్పడం తొందరపాటు. సామాజిక అసమానతలు, భూహక్కుల వివాదాలు, గనుల అనుమతులపై స్థానిక ప్రజల ఆందోళనలు, ఆదివాసీ ప్రాంతాల్లో అభివృద్ధి లోపాలు ఇంకా పూర్తిగా పరిష్కారమవ్వలేదు. అరణ్య హక్కుల చట్ట అమలు, మౌలిక సదుపాయాల విస్తరణ, విద్య–ఆరోగ్య సేవల మెరుగుదల వంటి చర్యలు కొంతమేర ప్రభావం చూపుతున్నప్పటికీ, అసంతృప్తి విత్తనాలు పూర్తిగా నశించలేదు. సాయుధ పోరాటం బలహీన పడినా భావజాలం మౌనంగా కొనసాగవచ్చని కొందరు విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.


ప్రస్తుతం కనిపిస్తున్న దృశ్యం ఒక చరమాంక దశలా అనిపిస్తోంది. గెరిల్లా దళాల సంఖ్య తగ్గింది; నాయకత్వం శూన్యంగా మారింది; లొంగుబాట్లు పెరిగాయి; ఎదురుకాల్పుల్లో నష్టం అధికమైంది; భద్రతా బలగాల ఆధిక్యం పెరిగింది. గణపతి యుగం ముగింపు దశలోకి వెళ్లగా ఉద్యమం కూడా సంక్షోభ దశను ఎదుర్కొంటోంది. ఒకప్పుడు దేశవ్యాప్తంగా విస్తరించిన ఎర్రచరిత్ర ఇప్పుడు కొన్ని అరణ్య ప్రాంతాలకు మాత్రమే పరిమితమైంది.

అంతిమంగా ఈ పరిణామం భారత ప్రజాస్వామ్యానికి ఒక పాఠం. సాయుధ ఉద్యమం క్షీణత భద్రతా విజయమే అయినప్పటికీ, దీర్ఘకాలిక శాంతి కోసం అభివృద్ధి, సామాజిక న్యాయం, రాజకీయ సంభాషణ సమానంగా అవసరం. నక్సల్బారి నుంచి దండకారణ్యం వరకు సాగిన ఈ ప్రయాణం ఒక యుగాన్ని నిర్వచించింది. ఇప్పుడు ఆ యుగం చరమాంకం లోకి చేరినట్టు కనిపిస్తున్నా, దాని మూల కారణాలపై సమగ్ర పరిష్కారం కనుగొనడమే స్థిరశాంతికి మార్గం.

# నదుల అనుసంధానమే శ్రీరామరక్ష

## వంశధార నుంచి పెన్నా వరకూ నదులను అనుసంధానించాలి
## పోలవరం ` నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టుతో మేలు
## కాళేశ్వరం కట్టినా మేం అభ్యంతరం చెప్పలేదు
## గోదవరిలో వృథా జలాలు వినియోగంలోకి తెస్తాం
## నదుల అనుసంధానంతో తెలుగు తల్లికి జలహారతి పడతా
## తాగు,సాగునీటి సరఫరా లక్ష్యంగా ప్రాజెక్టుల నిర్మాణం
## సాగునీటి రంగంపై శాసనసభలో సీఎం చంద్రబాబు

**అమరావతి,ఫిబ్రవరి26(నినాదం):** పోలవరం ` నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టు వల్ల ఎవరికీ నష్టం లేదని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు మరోమారు స్పష్టం చేశారు. గోదావరి నుంచి సముద్రంలోకి వెళ్లే వృథాగా వరద జలాలను.. ఆయా ప్రాజెక్ట్‌లకు తరలిస్తామని పేర్కొన్నారు. గోదావరిపై ఎగువన తెలంగాణ రాష్ట్రం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిందని, దీనికి తాము అభ్యంతరం చెప్పలేదని ప్రస్తావించారు. రెండు తెలుగు రాష్ట్రాలకూ దీని వల్ల లాభం కలుగుతుందని ఉద్ఘాటించారు. పోలవరం ` నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టుకి పొరుగు రాష్ట్రం అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. ప్రకృతిని ఆరాధించడం.. నీటిని పూజించే సంప్రదాయం మనదని సీఎం చంద్రబాబు అన్నారు. గోదావరికి అఖండ హారతి ఇచ్చామని, కృష్ణాకు పవిత్ర హారతి ఇచ్చామని గుర్తు చేస్తూ.. నదులను పూజించడం సంప్రదాయంగా పెట్టుకున్నామని తెలిపారు. సాగునీటి రంగంపై సీఎం చంద్రబాబు శాసనసభలో మాట్లాడారు. గంగా` కావేరి అనుసంధానం కావాలనేది నా ప్రగాఢ ఆకాంక్ష అని చెప్పారు. ఏ పనైనా చిన్న ఆలోచనతోనే మొదలవుతుంది. గంగా`కావేరి అనుసంధానం సాధ్యాసాధ్యాలపై ఆనాడే చర్చలు జరిగాయి. నదుల అనుసంధానం చేసి తెలుగుతల్లికి జలహారతి ఇచ్చే బాధ్యత మాది. నదుల అనుసంధానం వల్ల నీటి సమస్యలు తగ్గుతాయి. రాష్ట్రంలో కట్టిన ప్రాజెక్టులన్నీ ఎన్డీయే లేదా తెదేపా హయాంలోనే జరిగాయి. పట్టిసీమ నుంచి 100 టీఎంసీలు కృష్ణాకు తీసుకొచ్చాం. వెలిగొండ ప్రాజెక్టుకు నేనే శంకుస్థాపన చేశా... నేనే పూర్తి చేస్తున్నా. ధవళేశ్వరం వద్ద బ్యారేజీ నిర్మాణం వల్ల కాటన్ దొరను ఇప్పటికీ గుర్తుపెట్టుకుంటున్నారు. గోదావరి జిల్లాల్లో కాటన్ దొర విగ్రహాలు పెట్టి పూజిస్తున్నారని చంద్రబాబు అన్నారు. 2047 విజన్‌లో భాగంగా కూటమి ప్రభుత్వం ప్రధానంగా నీటి భద్రతపైనే దృష్టి సారించిందని సీఎం వ్యాఖ్యానించారు. గోదావరి, కృష్ణా పుష్కరాలను కూడా ఘనంగా నిర్వహించే బాధ్యత తమ ప్రభుత్వానికే దక్కిందని తెలిపారు. గోదావరికి అఖండ హారతి, కృష్ణా నదికి పవిత్ర హారతి ఇవ్వడం ద్వారా జలాలను అత్యంత విలువైన వనరుగా భావిస్తున్నామని పేర్కొన్నారు. గోదావరి నది నుంచి సగటున ఏడాదికి 3 వేల టీఎంసీల నీళ్లు సముద్రంలోకి వృథాగా పోతున్నాయని వివరించారు. వంశధార నుంచి పెన్నా వరకూ రాష్ట్రంలో నదులను అనుసంధానిస్తే సమస్యలు పరిష్కారమవుతాయని సీఎం చంద్రబాబు వెల్లడించారు. గంగా`కావేరీ అనుసంధానం జరగాలన్నది తన ప్రగాఢమైన ఆకాంక్ష అని చెప్పుకొచ్చారు. గంగా ` కావేరి అనుసంధానం సాధ్యాసాధ్యాలపై ఆనాడే చర్చలు జరిగాయని ప్రస్తావించారు. నదులు అనుసంధానం చేసి, తెలుగు తల్లికి జలహారతి ఇచ్చేలా ప్రణాళికలు చేస్తున్నామని తెలిపారు. హంద్రీనీవా ద్వారా 738 కిలోమీటర్ల మేర కాలువలను విస్తరించి కుప్పంలో పరమ సముద్రం చెరువు వరకూ నీరిచ్చామని వివరించారు. మడకశిర వరకూ నీళ్లు తీసుకెళ్లి ఆ ప్రాంత దాహార్తిని తీర్చామన్నారు. ఎన్టీఆర్ హయాంలోనే రాయలసీమకు తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రినీవా లాంటి ప్రాజెక్టులు చేపట్టినట్లు ప్రస్తావించారు. సాగునీటిపై 2014 నుంచి 2019లో రూ.68 వేల కోట్లు ఖర్చు చేశామని పేర్కొన్నారు. గడిచిన 20 నెలలుగా రూ.20 వేల కోట్ల వరకూ ఖర్చు చేయగలిగామని వివరించారు. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకూ నీరిచ్చి, శ్రీశైలంలో నీటిని పొదుపు చేసి 100 టీఎంసీలను రాయలసీమకు తరలించామని వెల్లడించారు. అందుకే ఆ ప్రాంతం రతనాల సీమగా మారిందన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి మార్కాపురంతో సహా వివిధ ప్రాంతాలకు న్యాయం చేస్తామని సీఎం చంద్రబాబు భరోసా కల్పించారు. ఆర్థిక ఇబ్బందులున్నా కూడా మార్కాపురం, ఒంగోలు జిల్లాలను సస్యశ్యామలం చేస్తామని సీఎం చంద్రబాబు మాటిచ్చారు. 30 ఏళ్ల ముందు ఆ ప్రాజెక్టు శంకుస్థాపన చేసి.. మొదటి దశను ఈ ఏడాది జూలైలోనే పూర్తి చేసి నీళ్లు ఇస్తామని చెప్పుకొచ్చారు. వెలిగొండ ప్రాజెక్టుకు రూ.2500 కోట్ల మేర ఇంకా ఖర్చు చేయాల్సి ఉందని వివరించారు. రూ.456 కోట్లతో ఫీడర్ కాలువ లైనింగ్ పనులకు శంకుస్థాపన చేశామని అన్నారు. ఈ క్రెడిట్ మొత్తం వైసీపీనే చోరీ చేస్తోందని ఆగ్రహించారు. వెలిగొండకు నీళ్లు రాకుండానే జగన్ రెడ్డి రిబ్బన్ కట్ చేశారని ఎద్దేవా చేశారు. కుప్పంలోనూ ట్యాంకర్లు తీసుకువచ్చి కాలువలో పోశారని విమర్శించారు. జగన్ హయాంలోని ఐదేళ్లలో ఉత్తరాంధ్ర ప్రాజెక్టులని నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. రూ.2 వేల కోట్లతో ఉత్తరాంధ్ర ప్రాజెక్టులన్నీ దశలవారీగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేశారని ఫైర్ అయ్యారు. డయాఫ్రాం వాల్‌ను గోదాట్లో కలిపేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో మళ్లీ ఆ ప్రాజెక్టును పరుగులు పెట్టిస్తున్నామని చెప్పుకొచ్చారు. పుష్కరాలకంటే ముందు ఆ ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని మాటిచ్చారు. చింతలపూడి ఎత్తిపోతలను పూర్తి చేసి ఏలూరు, కృష్ణా జిల్లాలకు నీరు అందించేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. 1312 టీఎంసీల నీటిని ఏపీ ప్రాజెక్టుల్లో నిల్వ చేసుకునే అవకాశం ఉందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 'ప్రస్తుతం 793 టీఎంసీల నీటితో రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లూ కళకళలాడుతున్నాయి. మే 15 తేదీన నారుమళ్లకు నీరిచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. 16 లక్షల హెక్టార్లలో మైక్రో ఇరిగేషన్ సాగుతో దేశంలోనే అగ్రస్థానంలో ఏపీ ఉంది. నీటి నిర్వహణ నుంచి పొదుపు చేసే వరకూ నీటి వినియోగదారుల సంఘాలకు అప్పగిస్తున్నాం. ఏపీ వ్యాప్తంగా భూగర్భ జలాల పెంపునకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నాం. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా సగటున 7 విటర్ల లోతులో భూగర్భ జలాలు ఉన్నాయి. భూగర్భజలాలు గణనీయంగా పెరగటంతో కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ మోటార్ల ద్వారా వినియోగం కూడా తగ్గింది. తద్వారా రూ.91 కోట్ల మేర విద్యుత్ కూడా ఆదా అయ్యింది. ఏపీలో 50 శాతం గ్రీన్ కవర్ పెరిగేలా చర్యలు తీసుకుంటున్నాం. ఒక్క తిరుమలలోనే 89 శాతం మేర పచ్చదనం ఉంది. గత పాలనలో గుండ్ల కమ్మ గేట్లు కొట్టుకుపోతే గేట్లు పెట్టేందుకు కూడా కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. వైసీపీ హయాంలో పోలవరం డయాఫ్రాం వాల్ కొట్టుకుపోతే.. దాన్ని కూడా గుర్తించలేదు. జగన్ హయాంలో చేయని తప్పునకు నన్ను 53 రోజుల పాటు జైల్లో పెట్టారు. రాష్ట్రంలోని ప్రతి ఎకరాకూ నీరు ఇవ్వాలనే లక్ష్యంతోనే పనిచేస్తున్నాను. కావేరిపై రెండు రాష్ట్రాలు ఎలా కొట్టుకున్నాయో చూశాం. నీరుంటే ఎలాంటి సమస్యలూ రావు. నీటి భద్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. కొందరు రాజకీయం కోసమే నీటి సమస్యల్ని తీసుకొస్తున్నారు. ఏపీకి ఉండే వాటర్ సెక్యూరిటీ దక్షిణ భారత్‌లో మరే రాష్ట్రానికీ లేదు. భూమినే జలాశయంగా మార్చి నీటి సంరక్షణ చేయాలని అందరికీ పిలుపునిస్తున్నాను. వ్యవసాయానికి, పరిశ్రమలకు నీరు ఇవ్వడంతో పాటూ ప్రతి ఇంటికీ తాగునీరు ఇస్తే లక్ష్యాన్ని సాధించినట్లే. తెలుగు తల్లికి జలహారతి ఇచ్చేలా ప్రతి ఎకరాకూ నీరిచ్చే దృఢ సంకల్పంతో పనిచేస్తున్నాం. రాష్ట్రంలో ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు బ్లూ ప్రింట్‌ను కూడా సిద్ధం చేస్తున్నాం' అని సీఎం నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. చేయని నేరానికి నన్ను గత పాలకులు.. 53 రోజులు పాటు జైల్లో పెట్టారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకూ నీరు ఇవ్వాలన్న లక్ష్యంతోనే పని చేస్తున్నా. కావేరిపై రెండు రాష్ట్రాలు ఎలా కొట్లాడుకుంటున్నాయో చూశాం. నీరు పుష్కలంగా ఉంటే ఎలాంటి సమస్యలు రావు. నీటి భద్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. కొందరు రాజకీయం కోసమే నీటి సమస్యలను తీసుకొస్తున్నారు. ఏపీకి ఉండే వాటర్‌సెక్యూరిటీ దక్షిణ భారత్‌లో మరే రాష్ట్రానికీ లేదు. భూమినే జలాశయంగా మార్చి నీటి సంరక్షణ చేయాలని అందరికీ పిలుపునిస్తున్నా. సాగునీరు, పరిశ్రమలకు నీరు, ప్రతి ఇంటికీ తాగునీరు ఇస్తే లక్ష్యం సాధించినట్లే. తెలుగుతల్లికి జలహారతి ఇచ్చేలా ప్రతి ఎకరాకు నీరివ్వాలని సంకల్పం. రాష్ట్రంలో ప్రాజెక్టుల పూర్తికి బ్లూప్రింట్ సిద్ధం చేస్తున్నాం అని చంద్రబాబు వివరించారు.



## దగ్గు లేదా జలుబు ఉన్నప్పుడు

# అరటిపండు తింటే ఏమవుతుంది..?

### డాక్టర్లు చెప్పేది తెలిస్తే షాకే..



అరటిపండు.. సామాన్యుడి ఆపిల్. ఏడాది పొడవునా అతి తక్కువ ధరకు లభించే ఈ పండు శక్తికి నిలయం. అయితే జలుబు లేదా దగ్గు ఉన్నప్పుడు అరటిపండు తింటే సమస్య మరింత ముదురుతుందనే భయం చాలామందిలో ఉంది.

సఫ్దర్‌జంగ్ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ దీపక్ సుమన్ ప్రకారం.. అరటి పండ్లు నేరుగా జలుబును కలిగించవు. ఇందులో విటమిన్ బి6, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీర రోగనిరోధక శక్తికి మేలు చేస్తాయి. అరటిపండు తినడం వల్ల జలుబు తీవ్రమవుతుందని నిరూపించడానికి వైద్య శాస్త్రంలో శాస్త్రీయ ఆధారాలు లేవు. అయితే ఇప్పటికే జలుబు లేదా దగ్గుతో బాధపడుతున్నప్పుడు, కొంతమందిలో ఇది అసౌకర్యాన్ని పెంచవచ్చు.

**ఆయుర్వేదం ఏమంటోంది?**

ఢిల్లీ ప్రభుత్వ ఆయుర్వేద విభాగ నిపుణులు డాక్టర్ ఆర్.పి. పరాశర్ అభిప్రాయం ప్రకారం.. ఆయుర్వేదంలో అరటిపండు స్వభావాన్ని చలవ చేసేది గా పరిగణిస్తారు. ఇది శరీరంలో కఫాన్ని పెంచే అవకాశం ఉంది. అందుకే చలికాలంలో లేదా వర్షాకాలంలో జలుబు ఉన్నప్పుడు దీన్ని నివారించాలని ఆయుర్వేదం సూచిస్తుంది. సాధారణ ఆరోగ్యం ఉన్నవారికి ఇబ్బంది లేకపోయినా, జలుబు స్వభావం ఉన్నవారు రాత్రిపూట లేదా చలికాలంలో అరటిపండుకు దూరంగా ఉండటమే మంచిది.

**అరటిపండు ఎవరెవరు తినకూడదు?**

ఈ సమస్యలు ఉన్నవారు



జలుబు ఉన్న సమయంలో అరటిపండుకు దూరంగా ఉండటం శ్రేయస్కరం. తరచుగా జలుబు, తుమ్ముల బారిన పడేవారు. అలెర్జీల వల్ల ముక్కు కారే సమస్య ఉన్నవారు. టాన్సిల్స్ లేదా గొంతు నొప్పి ఉన్నవారు. అరటిపండుతో కలిగే అద్భుత ప్రయోజనాలు జలుబు లేని సమయంలో అరటిపండు ఒక సూపర్‌ఫుడ్‌గా పనిచేస్తుంది.

**ఇన్‌స్టంట్ ఎనర్జీ:** వ్యాయామం చేసేవారికి, నీరసంగా ఉన్నవారికి తక్షణ శక్తిని ఇస్తుంది.

**గుండె ఆరోగ్యం:** ఇందులోని పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది.

**జీర్ణక్రియ:** ఫైబర్ అధికంగా ఉండటం వల్ల మలబద్ధకం సమస్యను నివారిస్తుంది

# మామిడిపండు తింటే ఏమవుతుంది..?



**మామిడి సీజన్ వచ్చిందంటే చాలు.. ఆ మధుర ఫలాలను చూసి నోరు ఊరని వారుండరు. కానీ మధుమేహ వ్యాధిగ్రస్తులు మాత్రం అబ్బే మామిడి తింటే షుగర్ లెవల్స్ పెరిగిపోతాయి అనే భయంతో ఆ అమృతాన్ని దూరం పెడుతుంటారు.**

మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇప్పుడు ఒక తీపి కబురు అందింది. మామిడి పండ్లు తినడం వల్ల షుగర్ పెరగడం పక్కన పెడితే కొన్ని ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయని తాజా పరిశోధనలు చెబుతున్నాయి. నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం.. టైప్-2 డయాబెటిస్ ఉన్నవారు సరైన పద్ధతిలో మామిడి తింటే అది వారి ఆరోగ్యానికి మేలు చేస్తుందని తేలింది.

**ఏమిటా పరిశోధన?**
సుమారు ఎనిమిది వారాల పాటు నిర్వహించిన ఈ అధ్యయనంలో పరిశోధకులు కొన్ని ఆసక్తికరమైన అంశాలను గుర్తించారు. రోజువారీ అల్పాహారంలో కేలరీలు, కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండే ఆహారానికి బదులుగా మామిడిని తీసుకున్న వారిలో చక్కెర స్థాయిలు పెరగకపోగా, నియంత్రణలో ఉన్నట్లు గమనించారు. మామిడి తినడం వల్ల శరీరంలో మంచి కొలెస్ట్రాల్ పెరిగి గుండె ఆరోగ్యం మెరుగుపడిందని తేలింది. సరైన పరిమాణంలో తీసుకున్నప్పుడు ఇది బరువు పెరగకుండా చేయడంలో కూడా సహాయపడింది.

**ఎలా తింటే సురక్షితం?**
మామిడి పండు తింటే షుగర్ పెరుగుతుందా లేదా అనేది మీరు ఎంత తింటున్నారు, ఎలా తింటున్నారు..? అనే దానిపై ఆధారపడి ఉంటుంది. రోజుకు 250 గ్రాముల కంటే ఎక్కువ మామిడి పండును తీసుకోకూడదు. మామిడి తిన్న రోజున, మీరు తీసుకునే ఇతర కార్బోహైడ్రేట్లు, స్టార్చ్ ఉన్న ఆహారాన్ని



తగ్గించాలి.
బిర్యానీలు లేదా స్వీట్లు తిన్న తర్వాత మామిడి పండు తింటే మాత్రం షుగర్ లెవల్స్ అకస్మాత్తుగా పెరిగే ప్రమాదం ఉంది.
మామిడిలో దాగున్న పోషక విలువలు
మామిడి కేవలం రుచికి మాత్రమే కాదు, ఇది పోషకాల గని కూడా..
విటమిన్లు: విటమిన్ A, C, B6 పుష్కలంగా ఉంటాయి.
ఖనిజాలు: పొటాషియం, ఐరన్ లభిస్తాయి.
యాంటీఆక్సిడెంట్లు:



శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని పెంచే యాంటీఆక్సిడెంట్లు ఇందులో మెండుగా ఉన్నాయి.

## ఎండ వల్ల మీ చర్మం నల్లబడిందా..

# సమ్మర్‌లో మీ ఫేస్ గ్లో పెరగాలంటే..

### ఈ సింపుల్ ఫేస్ ప్యాక్ ట్రై చేయండి..

మన ముఖం అందంగా కనిపించడానికి మనం అనేక రకాల ఫేస్ క్రీములు, లోషన్లు, ఫేస్ వాష్ క్రీములను ఉపయోగిస్తాము. కానీ, ఆయుర్వేద నిపుణులు మార్కెట్‌లో తక్కువ ధరకు లభించే బీట్‌రూట్‌తో ముఖం మెరుపును పెంచుకోవచ్చని సూచిస్తున్నారు.




బీట్‌రూట్‌లో చర్మానికి గులాబీ రంగును ఇచ్చే సహజ వర్ణద్రవ్యం ఉంటుంది. బీట్‌రూట్, శనగపిండితో కలిపితే మంచి ఫేస్ ప్యాక్‌గా మారుతుంది. బీట్‌రూట్ జ్యూస్ తాగటం వల్ల ఒంట్లో నీరసాన్ని తొలగించడమే కాకుండా, చర్మం లోపలి నుండి మళ్ళీ మెరిసేలా చేస్తుంది.

ముఖ కాంతిని పెంచడానికి ఉపయోగించే బీట్‌రూట్ ఫేషియల్ క్రీమ్‌లో శనగ పిండిని సహజ ఎక్స్‌ఫోలియంట్‌గా ఉపయోగిస్తారు. ఇది చర్మం ఉపరితలం నుండి చనిపోయిన చర్మ కణాలను తొలగించడంలో సహాయపడుతుంది. బీట్‌రూట్ రసంతో కలిపినప్పుడు ఇది చర్మం రంధ్రాలలో చిక్కుకున్న మురికి, అదనపు నూనెను తొలగిస్తుంది. దీంతో చర్మం శుభ్రంగా, మృదువుగా మారుతుంది.

మీకు జిడ్డుగల చర్మం ఉండి, తరచుగా మొటిమలతో బాధపడుతుంటే ఈ నివారణ ప్రయోజనకరంగా ఉంటుంది. వేరుశెనగ వెన్న అదనపు సెబమ్‌ను గ్రహిస్తుంది. బీట్‌రూట్‌లోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు చర్మపు మంట, ఎరుపును తగ్గించడంలో సహాయపడతాయి. ఈ ప్యాక్ మొటిమల బ్యాక్టీరియాతో పోరాడటానికి కూడా సహాయపడుతుంది. బీట్‌రూట్‌లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది హైపర్‌పిగ్మెంటేషన్, నల్ల మచ్చలను తగ్గించడంలో సహాయపడుతుంది అని డాక్టర్ సిరాజ్ చెప్పారు. శనగ పిండి తో ప్రతిరోజూ దీన్ని ఉపయోగించడం వల్ల చర్మపు రంగు సమం అవుతుంది. ఇది వడదెబ్బ నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

బీట్‌రూట్, శనగపిండితో ఫేస్ ప్యాక్ తయారు చేయటానికి ఒక గిన్నెలో 2 టీస్పూన్ల శనగ పిండిని తీసుకోవాలి. ఇందులో 2-3 టీస్పూన్ల తాజా బీట్‌రూట్ జ్యూస్ వేసి కలపండి. దీనికి అర టీస్పూన్ పెరుగు లేదా రోజ్ వాటర్‌ను కూడా యాడ్ చేసుకుని మెత్తని పేస్ట్‌ను తయారు చేసుకోవాలి. ఈ పేస్ట్ చాలా చిక్కగా, లేద పల్చగా కాకుండా సరైన విధంగా కలుపుకోండి. ఇప్పుడు ముందుగా మీ ముఖాన్ని తేలికపాటి క్లెన్సర్‌తో శుభ్రం చేసుకోండి. తయారుచేసిన పేస్ట్‌ను బ్రష్ లేదా వేళ్లతో మీ ముఖం, మెడపై సమానంగా అప్లై చేసుకోండి. కళ్ళ చుట్టూ ఉన్న సున్నితమైన ప్రాంతాన్ని వదిలేయండి. తర్వాత దానిని 15 నుండి 20 నిమిషాలు ఆరనివ్వండి.

ప్యాక్ ఆరిన తర్వాత చేతులతో కొంచెం నీటిని తీసుకుని, మీ ముఖాన్ని వృత్తాకారంలో సున్నితంగా మసాజ్ చేయండి. తర్వాత మీ ముఖాన్ని చల్లని లేదా గోరువెచ్చని నీటితో కడగాలి. బీట్‌రూట్ ముదురు రంగులో ఉంటుంది. కాబట్టి మీ ముఖం కొద్దిగా గులాబీ రంగులోకి మారితే చింతించకండి. కొంత సమయం తర్వాత, అది దాని సహజ మెరుపుకు తిరిగి వస్తుంది. మీ ముఖం కడుక్కున్న తర్వాత మాయిశ్చరైజర్ రాసుకోవడం మర్చిపోవద్దు. చర్మ సమస్యల నుండి బయటపడటానికి వారానికి రెండుసార్లు ఈ ప్యాక్ ఉపయోగించండి. అయితే, చర్మ సమస్యలు ఉన్నవారు, పిల్లలు దీనిని ఉపయోగించే ముందు వైద్య నిపుణులను సంప్రదించాలి.



## నిద్ర లేకపోతే

# బాడీ షెడ్డుకేనట..

### ఈ రోగాలు రాకముందే జాగ్రత్త పడండి..

నేటి వేగవంతమైన జీవితంలో.. చాలా మంది నిద్రలేమిని ఎదుర్కొంటున్నారు. రాత్రిపూట మొబైల్ ఫోన్ వాడకం, నిరంతరం స్క్రీన్ సమయం, ఒత్తిడి, రోజువారీ దినచర్యలు సరిగా లేకపోవడం, ఆలస్యంగా భోజనం చేయడం, షిఫ్ట్ పని, మానసిక ఒత్తిడి ఇవన్నీ నిద్రను ప్రభావితం చేస్తాయి.

కొంతమంది పనిభారం కారణంగా సమయానికి నిద్రించడానికి ఇబ్బంది పడుతుండగా.. మరికొందరు ఆందోళన, అతిగా ఆలోచించడం వల్ల నిద్రపోవడానికి ఇబ్బంది పడుతున్నారు. అధిక కెఫిన్ వినియోగం, రాత్రిపూట టీవీ చూడటం, నిర్ణీత సమయంలో నిద్రపోకపోవడం కూడా ప్రధాన కారణాలని.. వైద్య నిపుణులు చెబుతున్నారు.

అటువంటి పరిస్థితిలో, నిద్ర లేకపోవడం క్రమంగా ఒక అలవాటుగా మారుతుంది.. ఇది శరీరం సహజ నిద్ర సమతుల్యతను దెబ్బతీస్తుంది. శరీరానికి విశ్రాంతి ఇవ్వడానికి, మనస్సును రిఫ్రెష్ చేయడానికి, కణాలను రిపేర్ చేయడానికి తగినంత.. మంచి నిద్ర అవసరమని భావిస్తారు. తగినంత నిద్ర లేనప్పుడు, శరీరం, మనస్సు రెండూ ప్రభావితమవుతాయి. ఇది అనేక వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. అవేంటో మరింత తెలుసుకుందాం..

**నిద్ర లేకపోవడం వల్ల ఏ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది?**

లేడీ హార్డింజ్ హాస్పిటల్‌లోని మెడిసిన్ విభాగం డైరెక్టర్, నూణ డాక్టర్ ఎా.ఎ. ఘోటేకర్ వివరిస్తూ.. దీర్ఘకాలిక నిద్ర లేమి అనేక తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. ఇది అధిక రక్తపోటు, గుండె జబ్బులు, మధుమేహం ప్రమాదాన్ని పెంచుతుంది. తగినంత నిద్ర లేకపోవడం వల్ల శరీరంలో హార్మోన్ల అసమతుల్యత కూడా ఏర్పడుతుంది.. ఇది ఊబకాయానికి దారితీస్తుంది.

బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ కూడా ఇన్ఫెక్షన్ ప్రమాదాన్ని పెంచుతుంది. దీర్ఘకాలిక నిద్ర లేమి నిరాశ, ఆందోళన -- జ్ఞాపకశక్తి కోల్పోవడం వంటి మానసిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. అందువల్ల, నిద్రను నిర్లక్ష్యం చేయడం ఆరోగ్యానికి హానికరం.

లక్షణాలు ఏమిటి?
నిద్ర లేమి లక్షణాలు క్రమంగా కనిపిస్తాయి. సాధారణ సంకేతాలలో రోజంతా అలసట, చిరాకు, తలనొప్పి, దృష్టి కేంద్రీకరించడంలో ఇబ్బంది, ఏకాగ్రత లేకపోవడం వంటివి ఉంటాయి. తరచుగా ఆవలించడం, కళ్ళు బరువెక్కడం కూడా లక్షణాలు కావచ్చు. కొంతమందికి జ్ఞాపకశక్తి కోల్పోవడం, నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బంది కూడా ఉంటుంది. దీర్ఘకాలిక నిద్ర లేమి ఒత్తిడి -- మానసిక స్థితిలో మార్పులను పెంచుతుంది.

దాన్ని ఎలా నివారించాలి?
తగినంత నిద్ర పొందడానికి, ప్రతిరోజూ ఒకే సమయంలో పడుకోవడం, మేల్కొవడం అలవాటు చేసుకోండి. పడుకునే ముందు మొబైల్ ఫోన్లు, టీవీ చూడటం మానుకోండి. తేలికపాటి భోజనం తినండి.. కెఫిన్ తీసుకోవడం పరిమితం చేయండి. మీ నిద్ర వాతావరణాన్ని నిశ్శబ్దంగా, సౌకర్యవంతంగా ఉంచండి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి.. కానీ పడుకునే ముందు కఠినమైన వ్యాయామాన్ని నివారించండి. ఒత్తిడిని తగ్గించడానికి ధ్యానం లేదా యోగా ప్రయత్నించండి.

## నూనెతో పనిలేదు..

# సింపుల్‌గా కరకరలాగే అప్పడాలు

### ఎలా వెయించుకోవాలో తెలుసుకోండి!



మన భారతీయల్లో చాలా మంది భోజనం చేసేప్పుడు పక్కకు నంచుకోవడానికి వడియాలు, అప్పడాలను ఎక్కువగా ఉపయోగిస్తారు. పప్పు అన్నం, లేదా సాంబార్‌తో తినేప్పుడు ఈ అప్పడాల కాంబినేషన్ వేరె లెవల్‌గా రుచిని అందిస్తుంది. అయిఏ ఈ అప్పడాలు వెయించేందుకు మనం సాధారణంగా అయిల్‌ను ఉపయోగిస్తాం.

కానీ ప్రస్తుత రోజుల్లో అనారోగ్యం కారణంగా చాలా మంది నూనెకు దూరంగా ఉండాలని చూస్తున్నారు. అలాంటి వారి కోసమే మాస్టర్ చెఫ్ పంకజ్ బధోరియా అదిరిపోచే చిట్కాను తీసుకొచ్చారు. చుక్క నూనె కూడా లేకుండా మన వంటిట్లో లభించే ఉప్పుతో అప్పడాలను వేయించుకోవచ్చని ఆయన చెబుతున్నారు.

ఇందుకోసం ముందుగా మనం ఒక మందమైన బాండి తీసుకొని దాన్ని స్టౌపై ఉంచి దానిలో కాస్త ఉప్పు పోయాలి. తర్వాత దాన్ని వేడి చేయాలి. ఉప్పు నుంచి వేడి అవిరి వచ్చిందంటే అది వెయించడానికి సిద్ధమైనట్టు అర్థం. ఇక మీ ఇంట్లో ఒడియాలు, లేదా అప్పడాలు తెచ్చి ఉప్పులో వేసి గరిటతో కలపండి. ఆ ఉప్పు వేడికి అప్పడాలు ఉబ్బుతూ క్రిస్పీగా తయారవుతాయి.

అప్పడాలు పూర్తిగా కాలేందుకు వాటిని పూర్తిగా ఉప్పులో మునిగేలా గరిటెలో కలుపుతూ ఉండడండి. అలాగే వాటిని తొగించేప్పుడు జాలి గంటెతో తీసుకేందుకు ప్రయత్నించండి. ఇలా చేయడం ద్వారా అప్పడాలకు ఉప్పు అంటుకోకుండా ఉంటుంది. అంతేకాదు మీకు బయట మార్కెట్‌లో దొరికే రంగురంగుల అప్పడాలను కూడా ఈ ఉప్పులో వెయించుకోవచ్చు.

ఇవే కాదు నూనె లేకుండా అప్పడాలు వేయించుకునేందుకు మైక్రోవేవ్ ఓవెన్ కూడా బెస్ట్ ఆప్షన్. అప్పడాలు దేదా వడియాలను ఇందులో వేసి 'ఫ్రై' ఆప్షన్ పెట్టి సెట్ చేస్తే క్షణాల్లోనే మీకు అప్పడాలు రెడీ అవుతాయి. ఎయిర్ ఫ్రైయర్‌తో కూడా అయిల్ లేకుండా స్నాక్స్ చేసుకోవచ్చు. మీతో ఇవేవి లేవు అనుకుంటే ఉప్పు మీకు బెస్ట్ ఆప్షన్ అవుతంది.

ఇలా అయిల్ ఫ్రీ అప్పడాలు నూనె పదార్థాలు తినొద్దు అనుకునే వారికి ఆరోగ్యంపై శ్రద్ధ వహించే వారికి, బరువు తగ్గాలనుకునే వారికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. అలాగే ఇవి ఎంతో ఆరోగ్యంగా ఉంటాయి.



## ఉదయం లాభాలు..

# మధ్యాహ్నం నష్టాలు..

క్రూడాయిల్ ధరలు ఏడు నెలల గరిష్ఠానికి చేరడం, ఎఫ్ఎమ్‌సీజీ, మెటల్, రియాల్టీ రంగాల్లో గరిష్ఠాల వద్ద మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడం, అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాల వల్ల సూచీలు కిందకు దిగి వచ్చాయి.

**ఉదయం లాభాలు..**
**మధ్యాహ్నం నష్టాలు..**

ఉదయం లాభాల్లో కదలాడిన దేశీయ సూచీలు మధ్యాహ్నం నష్టాల్లోకి ప్రవేశించాయి. క్రూడాయిల్ ధరలు ఏడు నెలల గరిష్ఠానికి చేరడం, ఎఫ్ఎమ్‌సీజీ, మెటల్, రియాల్టీ రంగాల్లో గరిష్ఠాల వద్ద మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడం, అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాల వల్ల సూచీలు కిందకు దిగి వచ్చాయి. అమెరికా-ఇరాన్ మధ్య ముదురుతున్న ఉద్రిక్తతలు కూడా మదుపర్లలో ఆందోళన కలిగిస్తున్నాయి. దీంతో సెన్సెక్స్,




నిఫ్టీ ఫ్లాట్‌గా రోజును ముగించాయి. గత సెషన్ ముగింపు (82,276)తో పోల్చుకుంటే గురువారం ఉదయం దాదాపు 220 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింత పైకి ఎగిసింది. అయితే మధ్యాహ్నం తర్వాత అమ్మకాలు మొదలు కావడంతో కిందకు దిగి వచ్చింది. ఇంట్రాడే గరిష్ఠంతో పోల్చుకుంటే మధ్యాహ్నం తర్వాత 500 పాయింట్లు పడిపోయింది. చివరకు 27 పాయింట్ల నష్టంతో 82,248 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ 14 పాయింట్ల స్వల్ప లాభంతో 25,496 వద్ద స్థిరపడింది

సెన్సెక్స్, నిఫ్టీలో మ్యాన్‌కైండ్ ఫార్మా, ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్, ఒరాకిల్ ఫిన్‌సర్వ్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్, ఫోర్టిస్ హెల్త్ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి .సమ్మాన్ క్యాపిటల్, డిక్సన్ టెక్నాలజీస్, సీడీఎస్ఎల్, కేఫిన్ టెక్నాలజీస్, ముత్తూట్ ఫైనాన్స్ మొదలైన షేర్లు నష్టాలను మూటగట్టుకు న్నాయి. బ్యాంక్ నిఫ్టీ 144 పాయింట్లు ఆర్జించింది. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 392 పాయింట్లు లాభపడింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 90.91గా ఉంది.

## మనీ లాండరింగ్ కేసులో

# ఈడీ విచారణకు హాజరైన అనిల్ అంబానీ

ముంబై: రిలయన్స్ ADAG గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబానీ మనీ లాండరింగ్ కేసులో విచారణ ఎదుర్కొంటున్నారు. ఫెమా (FEMA ) నిబంధనల ఉల్లంఘనకు సంబంధించిన కేసులో విచారణ నిమిత్తం ఆయన ఇవాళ ముంబైలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కార్యాలయానికి చేరుకున్నారు.

**విదేశీ ఆస్తుల వివాదం:** అనిల్ అంబానీ విదేశాల్లో అక్రమంగా ఆస్తులు కలిగి ఉన్నారని, వాటికి సంబంధించిన వివరాలను భారత అధికారులకు వెల్లడించలేదని ఆదాయపు పన్ను శాఖ, ఇతర సంస్థలు ఆరోపిస్తున్నాయి.

**ఫెమా ఉల్లంఘనలు:** విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం కింద నిబంధనలను అతిక్రమించి విదేశాలకు నిధులు మళ్లించినట్లు ఈడీ అనుమానిస్తోంది. దీనిపై వివరణ కోరుతూ అధికారులు ఆయనకు గతంలోనే నోటీసులు జారీ చేశారు.

**పండోరా పేపర్స్ లింక్:** గతంలో సంచలనం సృష్టించిన 'పండోరా పేపర్స్' లీక్‌లోనూ అనిల్ అంబానీ పేరు ఉండటం గమనార్హం. బ్రిటీష్ వర్జిన్ ఐలాండ్స్ వంటి దేశాల్లో ఆయనకు షెల్ కంపెనీలు ఉన్నాయని ఆరోపణలు వచ్చాయి.



**విచారణ వివరాలు:**
అనిల్ అంబానీ ఈడీ కార్యాలయానికి చేరుకుని అధికారుల ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ఆయనకు సంబంధించిన వివిధ బ్యాంకు ఖాతాలు, విదేశీ పెట్టుబడులు, కంపెనీల లావాదేవీల పత్రాలను అధికారులు పరిశీలిస్తున్నారు. గతంలో యెస్ బ్యాంక్ ప్రమోటర్ రాణా కపూర్‌పై నమోదైన కేసులోనూ అనిల్ అంబానీ స్టేట్‌మెంట్‌ను ఈడీ రికార్డ్ చేసింది.

వరుస ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న అనిల్ అంబానీకి ఈ తాజా విచారణ మరిన్ని ఇబ్బందులు తెచ్చిపెట్టేలా కనిపిస్తోంది. అయితే, ఈ ఆరోపణలపై అనిల్ అంబానీ లేదా ఆయన ప్రతినిధులు ఇప్పటివరకూ అధికారికంగా ఎటువంటి స్పందన ఇవ్వలేదు.

## నినాదం మార్కెట్

## ఈవీ రంగంలోకి గత ఐదేళ్లలో

# రూ.2.23 లక్షల కోట్ల పెట్టుబడులు

### ఐఈఈఎఫ్ఏ నివేదిక అంచనా

**న్యూఢిల్లీ:** గడిచిన ఐదేళ్లలో (2020-25) దేశీయ విద్యుత్ వాహ న రంగంలోకి రూ. 2.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చి ఉంటాయని ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎనర్జీ ఎకనామిక్స్ అండ్ ఫైనాన్షియల్ అనాలిసిస్ (ఐఈఈఎఫ్ఏ) తాజా నివేదిక అంచనా వేసింది. కానీ, 2030 లక్ష్యాల సాధనకు అవసరమైన రూ. 12.50 లక్షల కోట్ల పెట్టుబడుల్లో ఇది కేవలం 18 శాతమేనని పేర్కొంది. కాబట్టి, ఈ ఐదేళ్లలో ఈవీ రంగంలోకి పెట్టుబడులు భారీగా పుంజుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. 2030 నాటికి మిగతా




రూ. 10.2 లక్షల కోట్ల పెట్టుబడులను సమీకరించేందుకు వ్యవస్థాగత ఫైనాన్సింగ్ సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఐఈఈఎ?ఫఏ నివేదిక సహ రచయిత శుభమ్ శ్రీవాస్తవ అన్నారు. 2030 నాటికి ఈవీల వాటా ప్యాసింజర్ కార్ల విక్రయాల్లో 30 శాతానికి, వాణిజ్య వాహన అమ్మకాల్లో 70 శాతానికి, బస్సుల విక్రయాల్లో 40 శాతానికి, ద్వి మరియు త్రిచక్ర వాహన సేల్స్‌లో 80 శాతానికి పెంచాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## మూసి ప్రక్షాళన పేరుతో పేదల ఇళ్లను కూల్చివేస్తే
# పోరాటం చేస్తాం.. ప్రజల పక్షాన నిలుస్తాం

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు**

**నిరసన పోరాటంలో పాల్గొన్న డాక్టర్ ఎస్.మల్లారెడ్డి, రావుల శేషగిరి**




**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 26 (నినాదం) :** మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇళ్లను కూల్చివేయడానికి వ్యతిరే కంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్రావు ఆధ్వ ర్యంలో ప్రజల పక్షాన నిలిచి పోరాటాలు, నిరసనలు తెలిపారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ కోసం లంగర్ హౌస్, బాపు ఘాట్ సమీపంలోని పేదలు, మధ్యతరగతి కుటుంబాల ఇళ్లను ప్రభుత్వం కూల్చివేస్తోందని బీజేపీ తీవ్ర నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్. రామచందర్ రావు బాధితుల పక్షాన నిలిచి, వారి ఇళ్లను కూల్చడాన్ని ఎట్టి పరిస్థితులలో అనుమతించబోమని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్ రెడ్డి, గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి, నరేష్ గౌడ్, ఇతర బీజేపీ శ్రేణులు పాల్గొని పాదయాత్రలు చేపట్టారు. ఈ పాదయాత్ర, ఆందోళనల ద్వారా మూసీ పరివాహక ప్రాంత బాధితులకు న్యాయం చేయాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు.

## అర్హులైన ముస్లింల అందరికీ
## రంజాన్ కానుకలను అందేలా చర్యలు తీసుకోండి



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 26(నినాదం) :** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు ప్రతి సంవత్సరం అందజేసే రంజాన్ కానుకలను గౌతమ్ నగర్ డివిజన్ లో ఉన్న ముస్లిం సోదరులకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం ఇందిరా నెహ్రూ నగర్ కు చెందిన అబుబకర్ మసీద్ మరియు మిర్జాలగూడలో గల కుతుబ్ షాహి మజీద్ ముస్లిం పెద్దలు బోయినపల్లి లోని ఎమ్మెల్యే కార్యాలయం లో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ముస్లిం సోదరులందరికి కానుకలు అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం గారు.. ఇందిరా డైరీ ఏమైంది సారు

**ఎఫ్ ఎస్ సలాం బిఆర్ఎస్ నాయకులు**



**కొడంగల్, ఫిబ్రవరి,26(నినాదం):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం పైలెట్ ప్రాజెక్టుగా ఇందిరా డైరీ ద్వారా గేదెలను అందిస్తామని గత కొన్ని మాసాల క్రితం ప్రకటన చేశారని, ఇందిరా డైరీ ని పక్కకు పెట్టి ఈ స్కూటీ పథకాన్ని తెరమీదకి తెచ్చారని బిఆర్ ఎస్ నాయకులు ఎఫ్ ఎస్ సలాం అన్నారు. ఈస్కూటి ద్వారా ఏమాత్రం అభివృద్ధి కి ఉపయోగపడదని గతంలో ముఖ్యమంత్రి చేసిన ప్రకటన ప్రకారం ఇందిరా డైరీ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరాడైరీ పథకాన్ని అమలు చేసి ముస్లిం మైనార్టీలను ఆదుకోవాలని కోరారు.

## మచ్చ బొల్లారం భాగ్యనగర్ ఎంక్లేవ్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**అల్వాల్, ఫిబ్రవరి 26 (నినాదం) :** మచ్చ బొల్లారంలోని భాగ్యనగర్ ఎంక్లేవ్ సిసి రహదారుల నిర్మాణం కోసం 13 లక్షలు మాజీ కార్పొరేటర్ రాజ జితేంద్రనాథ్ ప్రతిపాదనలతో రోడ్డు పనులు ప్రారంభించజరిగింది. ఇట్టి సిసి రోడ్లనిర్మాణ నిధులు మంజూరు చేయించిన మాజీ కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ కు కాలనీ వాసుల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సాయి రెడ్డి, మల్లారెడ్డి, రాకేష్, రవి ,మహేందర్, రామయ్య, గోపాల్ సుధాకర్ స్వప్న శిరీష నవ్య సునీత నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, రాజేందర్ యాదవ్, శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ గౌడ్, లడ్డు రెడ్డి డి స్వామి, వెంకటేష్, కొండల్ రెడ్డి ,దేవేందర్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన..
# డిసిసి ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 26 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల 132 డివిజన్ టి.ఆర్.ఎస్ (బి.ఆర్.ఎస్) ముఖ్య నేత గ్రేటర్ హైదరాబాద్ బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గుమ్మడి మధుసూదన్ రాజు ముదిరాజ్ తీసుకొని డిసిసి ఉపాధ్యక్షులు దమ్మని శ్రావణ్ కుమార్ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రియతమ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనకు ఆకర్షితులై గుమ్మడి మధుసూదన్ రాజు బి.ఆర్.ఎస్ పార్టీని వదిలి కొలను హనుమంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థము పుచ్చుకొని కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పుకున్న సందర్భంలో మేడ్చల్ మల్కాజిగిరి డి.సి.సి ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రంగయ్య, కూన నవీన్ కుమార్ గౌడ్, రమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ అదనపు కలెక్టర్‌గా.. ఫైజాన్ అహ్మద్ బాధ్యతల స్వీకరణ




**మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 26 (నినాదం) :** మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ గా ఫైజాన్ అహ్మద్,మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ ను కలిసిన అదనపు కలెక్టర్ మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గా ఫైజాన్ అహ్మద్ ఐఎఎస్ (2021)ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు గురువారం అదనపు కలెక్టర్ ఛాంబర్లో బాధ్యతలు స్వీకరించారు. ముందుగా మర్యాద పూర్వకంగా జిల్లా కలెక్టర్ ను కలిసి పూల మొక్క అందించారు. నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ గా విధులు నిర్వహిస్తూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కు బదిలీ పై నియమితులయ్యారు.

# వేంకటేశ్వర స్వామి కృపా కటాక్షాలు భక్తులందరిపై ఉండాలి

**బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్.**




**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 26 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 – జీడిమెట్ల డివిజన్ గోదావరి హోమ్స్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీవారి "పంచదశ" (15వ) వార్షిక బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలను తొలగిస్తూ కొలిచిన వారి కొంగు బంగారం గా నిలుస్తున్న కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కరుణా కటాక్షాలు భక్తులందరిపై సంపూర్ణంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు తిరుమల రావు, ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, కోశాధికారి రామాచారి, సభ్యులు ఎస్.వెంకటేశం, కొండా మురళి, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, స్థానిక నాయకులు నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, విజయ్ హరీష్, బాల మల్లేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ కలెక్టర్‌గా దీపక్ తివారి



**వికారాబాద్, ఫిబ్రవరి 26(నినాదం ):** వికారాబాద్ జిల్లా కలెక్టర్ గా దీపక్ తివారి బాధ్యతలు తీసుకున్నారు. కొమ రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ గా విధులు నిర్వహించిన దీపక్ తివారి వికారాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు. ప్రస్తుతం కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న ప్రతీక్ జైన్ నారాయణపేట కు బదిలీపై వెళ్ళడం జరిగింది. వికారాబాద్ జిల్లాలో విద్య మౌలిక వసతులు సదుపాయాల రూపకల్పన అభివృద్ధి తనదైనశైలీ లో అభివృద్ధి చేయడం జరిగింది. విద్య మౌలిక వసతులు రూపురేఖలు మార్చి అభివృద్ధి చేయడంతో జిల్లా అధికారిగా తన ముద్ర వేయడం జరిగింది. ప్రస్తుతం భాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ కూడా తప్పకుండా తనదైన ముద్ర వేయడం కోసం యంత్రాంగం, ప్రజలు సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## సంతాప సభలో పాల్గొన్న
# లయన్ కొత్త రామారావు



**కాప్రా, ఫిబ్రవరి 26 ( నినాదం ) :** లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్– కుషాయిగూడ హాస్పిటల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వర్గీయ ఎల్.ఎన్. రామచందర్ సంతాప సభ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్– కుషాయిగూడ సభ్యులు మరియు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సభలో ట్రస్ట్ చైర్మన్ లయన్ కొత్త రామారావు, లయన్ చంద్రశేఖర్, లయన్ రవిశంకర్ రాజు, లయన్ ఫిలై, కొత్తపల్లి రాంబాబు, వెంకట్ రెడ్డి, లయన్ నర్సింగ్, లయన్ వెంకటపతి రాజు, లయన్ పెద్ది శ్రీను, లయన్ రాజేష్ వంశరాజ్, ప్రొఫెసర్ కోయ వెంకటేశ్వరరావు, లయన్ మోహన్, లయన్ దాస శ్రీనివాస్, లయన్ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## మల్లాయిపల్లెకు బస్సు
# సౌకర్యం కల్పించండి..!



**దుబ్బాక, ఫిబ్రవరి 26 (నినాదం) :** దుబ్బాక మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు మల్లాయిపల్లెలో బస్సు సౌకర్యాలు లేకపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోరుతూ 1వ వార్డు నివాసి కొంపెల్లి రచనశ్రీ, కొంపల్లి రాజు, బీజేపీ నాయకులు మహిపాల్ మొదలైనవారు దుబ్బాక ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగాబిజెపి నాయకురాలు కొంపల్లి రచనశ్రీ మాట్లాడుతూ "మా వార్డుకు బస్సులు రావడం లేదు. విద్యార్థులు కళాశాలలకు,ప్రజలు దుబ్బాక,సిద్దిపేట లకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్సు సౌకర్యాలు కల్పించడం ద్వారా సమస్య పరిష్కారమవుతుంది" అని అన్నారు. ఆర్టీసీ అధికారులు త్వరగా సానుకూల చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రభుత్వ సంక్షేమ
## పథకాలు ప్రజలకు చేరాలి

**మెదక్ జిల్లా నూతన కలెక్టర్ ప్రతిమా సింగ్**

**కొల్చారం ఫిబ్రవరి 26(నినాదం) :** ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. నూతన కలెక్టర్ కలెక్టరేట్ కు చేరుకో గానే జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ ఓ భుజంగ రావు,మెదక్ ఆర్డీవో రమాదేవి పూలమొక్క అందించి స్వాగతం పలికారు. గురువారం మెదక్ జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యత చేపట్టిన కలెక్టర్ కు జిల్లా అధికా రులు జిల్లా అధికారులు పూల మొక్కల తో స్వాగతం పలికి మర్యాదగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ప్రభు త్వం అప్పగించిన బాధ్యతను నెరవేర్చుతూ ,ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తానన్నా రు. ఇంటర్, పదో తరగతి పరీక్షల గురించి డీఈఓ ను, ఇంటర్ విద్యార్థి గారిని అడిగి తెలుసు కున్నారు. ప్రశా ంతంగా పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిఆర్ఓ భుజంగరావు, అధికారు లందరూ పాల్గొన్నారు.




# ఆరోగ్య వైద్య శిబిరాలు.. ప్రజల రక్షణకు సూచికలు

**గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో.. మెగా వైద్య శిబిరం**

**ఆటో యూనియన్ సేవలు శ్లాఘనీయం : మాజీ మేయర్ కావ్య**




**జవహర్ నగర్, ఫిబ్రవరి 26 (నినాదం):** ఆరోగ్య వైద్య శిబిరాలు ప్రజల ఆరోగ్య రక్షణకు సూచికలని, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సేవలు శ్లాఘనీయ మని జవహర్ నగర్ మాజీ తొలి మేయర్ మేకల కావ్య అన్నారు. ఐకమత్యం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో రాంకీ, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సహకారంతో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ లో గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సౌజన్యంతో గురువారం మెగా మెడికల్ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జవహర్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య హాజరై మాట్లాడుతూ, పేదల నివాసానికి నిలయమైన జవహర్ నగర్ లో ఆరోగ్య శిబిరం నిర్వహించడం ముదా బావమన్నారు. జవహర్ నగర్ లో గరీబోల్లే ఎక్కువగా నివసిస్తున్నారని వారు కనీస అవసరాలకు నోచుకోక ఇబ్బంది పడుతున్నారని, వారి ఆరోగ్య రక్షణ కోసం స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి మరిన్ని ఆరోగ్య వైద్య శిబిరాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. నేడు ప్రజలు ఎక్కువగా సరైన అవగాహన లేక క్యాన్సర్ బారిన పడుతున్నారని, క్యాన్స ర్ వ్యాధి పట్ల ప్రజలకు సరైన అవగాహన కల్పించి వైద్య శిబిరాల ద్వా రా ప్రజలకు సరైన మోటివేషన్ కల్పించి ఆరోగ్య విషయాల పట్ల ప్రజ లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజల ఆరోగ్య సంరక్షణకు రాంకి, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ తదితర సంస్థల కృషి అభినందనీ యమన్నారు. జవహర్ నగర్ పరిధిలోని ప్రజలందరూ ఈ హెల్త్ క్యాంపును సద్వినియం చేసుకొని ఆరోగ్య జవహర్ నగర్ కై పాటుపడా లన్నారు. హెల్త్ క్యాంపులో ప్రజలకు ఆరోగ్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆలూరి సంగీత రాజశేఖర్,ఆరోగ్య సిబ్బంది, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ధర్మాజీపేట పాఠశాలలో నూతన కౌన్సిలర్లకు ఘన సన్మానం

**నూతన కౌన్సిలర్లు మౌలిక వసతుల అభివృద్ధికి హామీ**



**దుబ్బాక ఫిబ్రవరి 26.(నినాదం) :** దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలో ధర్మాజీపేట వార్డులో జరిగిన ఎన్నికల్లో ఎన్నికైన 7వ వార్డు కౌన్సిలర్ గోవిందుగారి శోభారాణి విష్ణువర్ధన్ రెడ్డి,8వ వార్డు కౌన్సిలర్ మెరుపుల సాయికుమార్, 9వ వార్డు కౌన్సిలర్ వనం రమేష్ గార్లను ధర్మాజీపేట ఉన్నత పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బత్తుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ..., ప్రజల విశ్వాసంతో ఎన్నికైన నూతన కౌన్సిలర్లు గ్రామాభివృద్ధితో పాటు పాఠశాల అభివృద్ధికి కట్టుబడి ఉంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. "ప్రతి గ్రామంలో పాఠశాల బాగుంటేనే ఆ గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు వస్తాయి. విద్యార్థులు మంచి విద్యను పొందితేనే సమాజం అభివృద్ధి చెందుతుంది" అని పేర్కొన్నారు. ప్రస్తుతం పాఠశాలలో 163 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, అయితే పలు మౌలిక వసతుల కొరతలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ముఖ్యంగా ప్రతి తరగతిలకు అవసరమైన 75 డెస్కుల కొరత, బాలికల భద్రత దృష్ట్యా సీసీ కెమెరాల అవసరం, వంటగది ముందు రేకుల షెడ్ నిర్మాణం, వర్షకాలంలో నీరు నిలిచిపోతున్న ప్లేగ్రౌండ్ లెవెలింగ్, క్రీడల కోసం అదనపు స్థలం, మినరల్ వాటర్ సరఫరా, కాంప్లెక్స్ మీటింగుల కోసం 50 కుర్చీలు, రికార్డుల భద్రపరిచే బీరువాలు, డైనింగ్ హాల్‌లో విద్యుత్ సదుపాయం, స్థిరమైన ఇంటర్నెట్ కనెక్షన్ వంటి అంశాలను వారి దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశాలపై కౌన్సిలర్లు సానుకూలంగా స్పందించి, పాఠశాల అభివృద్ధికి తగిన సహకారం అందిస్తామని, సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పాఠశాలకు కౌన్సిలర్ అందర్నీ ఆహ్వానించి ఘనంగా సన్మానం చేయడం తమ జీవితంలో మర్చిపోలేని విషయం అని వారు తెలిపారు. పాఠశాలలో అకాడమిక్స్ చాలా బాగున్నాయని కొత్తగా గెలిచిన కౌన్సిలర్లు మరియు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు చెప్పినారు దీనికి నిదర్శనమే పాఠశాల నుండి నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ టెస్ట్ (ఎన్‌ఎమ్‌ఎమ్‌ఎస్) కి సెలెక్ట్ కావడం అదేవిధంగా రాష్ట్రస్థాయిలో ఇద్దరు విద్యార్థులు వాలీబాల్ టోర్నమెంట్స్ లో సీఎం కప్ టోర్నమెంట్ లో పాల్గొనడం నిదర్శనం అని అన్నారు. చివరిగా గోవింద గారి శోభారాణి విష్ణువర్ధన్ రెడ్డి, మెరుపుల సాయికుమార్, మనం రమేష్ గార్లు మాట్లాడుతూ, "పాఠశాల అభివృద్ధి అంటే గ్రామ అభివృద్ధి అని, విద్యార్థుల భవిష్యత్తు కోసం మేమంతా శాయశక్తుల కృషి చేస్తాము" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ మమత మరియు ప్రధానోపాధ్యాయులు బి రవీందర్ రెడ్డి గారు సీనియర్ ఉపాధ్యాయులు మహమ్మద్ సాదత్ అలీ, ఉపాధ్యాయులు పల్లె శ్రీనివాస్ గౌడ్ , కె. వెంకట కృష్ణమాచారి, ఆర్ శ్రీనివాస్ రెడ్డి, కె .శ్రీకాంత్, పి. బాలకృష్ణ, ఆర్. పద్మావతి , వి. శైలజ పిడి, ఎస్. దినేష్, బి. రాజేందర్ మరియు సి ఆర్ పి టి.నవీన్ కుమార్ గార్లు మరియు ధర్మాజీపేట వార్డు పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం హర్షాతిరేక వాతావరణంలో ముగిసింది.

## మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన శ్రీ జగజ్యోతి
# బసవేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ బాధ్యులు



**వికారాబాద్, ఫిబ్రవరి 26(నినాదం ) :** వికారాబాద్ పట్టణంలోని శ్రీ జగజ్యోతి బసవేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రాంగణంలో బసవ భవన్ నిర్మాణమవుతున్న తరుణంలో ఇటీవల మున్సిపల్ అధికారులు వివరణ కోరుతూ నోటీసులు జారీ చేయడంతో గురువారం సొసైటీ అధ్యక్షుడు బసవరాజ్, వీరశైవ సమాజం అధ్యక్షుడు విజయ్ కుమార్ అప్ప తదితరులు కమిషనర్ విక్రంసింహ రెడ్డిని కలిసి వివరాలు తెలిపారు. ఈ సందర్భం వారు వివరిస్తూ గతంలో కలెక్టర్ ఉత్తర్వుల ద్వారా ఎస్డిఎఫ్ నిధుల నుండి 20 లక్షలు మంజూరు చేయగా, పంచాయత్ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా నిర్మాణ పనులు చేపట్టినారు. దానికి తోడుగా వీరశైవ సమాజం దాతల ద్వారా అందిన చందా నిధులతో బసవ భవన్ 90 శాతం నిర్మాణాన్ని పూర్తిచేశారు. మిగతా నిర్మాణం పూర్తి చేసేందుకు తెలంగాణ స్పీకర్, స్థానిక ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ని సమాజం పెద్దలు నిధులు కోరగా ఆయన గత బసవ జయంతికి 21 లక్షలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి తాజాగా అందులో 10 లక్షలు విడుదల చేయాలని అధికారులకు ఆదేశాలు కూడా జారీ చేశారు. తాజాగా మున్సిపల్ అధికారులు ఆ నిర్మాణంపై వివరణ కోరుతూ నోటీసు అందించడంతో వీరశైవ సమాజం పెద్దలు గురువారం మున్సిపల్ అధికారులను కలిసి సంబంధిత విషయాలు క్లుప్తంగా వివరించి, సంబంధిత పత్రాలను అందజేశారు. ఈ విషయం గురించి అవగాహన లేక మునిసిపల్ శాఖ నూతన అధికారులు తమకు అందిన ఓ ఫిర్యాదు మేరకు అది అక్రమ నిర్మాణం అనుకొని నోటీస్ జారీ చేయడం జరిగిందని తెలిపారు. సంబంధిత ఆధారాలతో అది అక్రమ నిర్మాణం కాదని గ్రహించిన మున్సిపల్ కమిషనర్ ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో పని ప్రారంభమైందని సంతృప్తి చెందుతూ వారు జారీ చేసిన నోటీసును నిలుపుదలకు అంగీకారం తెలిపారు. ఈ కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు తెలిపి తమకు సహకరించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, ప్రస్తుత కౌన్సిలర్ చిగుళ్లపల్లి రమేష్, బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్ అనిల్ యాదవ్, బిజెపి కౌన్సిలర్ రుచిత సాయిచరణ్ రెడ్డి, బిఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్ కడియాల వేణు గోపాల్, బిఆర్ఎస్ కౌన్సిలర్ జ్యోతి సురేష్, కాంగ్రెస్ కౌన్సిలర్లు హీరేకర్ రాకేష్, వినోద్, బిజెపి సీనియర్ నాయకులు కోటిగారి శివరాజ్, మాజీ బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ తో పాటు ఇతర ముఖ్య నాయకులకు శ్రీ జగజ్యోతి బసవేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు బస్వారాజ్, వీరశైవ సమాజం అధ్యక్షులు విజయ్ కుమార్ అప్ప ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉండగా ఈ నిర్మాణం పై సమగ్ర విచారణ అవసరమని అధికారులు ఆచితుచి ముందుకు వెళ్ళాలని కొందరు స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# మూసీ గోస బీజేపీ భరోసా..

**ఇండ్లు కోల్పోతున్న బాధితులకు బీజేపీ పరామర్శ**



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 26 (నినాదం):** హైదరాబాద్: భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం మధు పార్క్ అపార్ట్మెంట్ వాసులను పరామర్శించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు , ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్సీ కొమురయ్య బొక్క నరసింహారెడ్డి, రాజేంద్ర నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రాజ భూపాల్ గౌడ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు మాట్లాడుతూ గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారానికి పాల్పడుతోందని, మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్‌తో అరాచకానికి పాల్పడుతోందని ధ్వజమెత్తారు. బాధిత కుటుంబాలకు చట్టపరంగా అన్ని విధాలుగా బీజేపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సుమారు 450 ఫ్లాట్లున్న మధు పార్క్ అపార్ట్మెంట్, బండ్లగూడ జాగీర్ విగ్నేశ్వర కాలనీ, కేకే కాలనీ వాసులు సుమారు 100 కుటుంబాలు రోడ్డున పడేయడం దురదృష్టకరమని, వెంటనే పనులు ఆగిపోవాలని తీవ్రంగా ఖండించారు. ప్రజల కొరకు ఎంత దూరమైనా వెళ్లి ప్రజలకు నష్టం కలగకుండా పోరాడతామని మధు పార్క్ రిడ్జ్ అపార్ట్మెంట్స్ నివాసితుల దయనీయ స్థితి చూస్తుంటే మనసు కలిగిస్తుందని దేశ సేవ చేసిన మాజీ సైనికులు రిటైర్డ్ ఉద్యోగులు మధ్యతరగతి ప్రజలు తమ జీవితకాల సంపాదనను ధారపోసి ఇక్కడ ఇల్లు నిర్మించుకున్నారని చట్టబద్ధంగా అన్ని అనుమతులు ఉన్నా రాత్రికి రాత్రి నిబంధనలు మారుస్తూ వారిని అక్రమ దారులుగా చిక్ చిత్రించడం అత్యంత దుర్మార్గమైన చర్యని ఆయన అన్నారు. బఫర్ జోన్ ను 12 మీటర్ల నుండి 50 మీటర్లకు పెంచి రోడ్డున పడేయాలని చూడడం కుశత్వం వ్యవస్థ పై నమ్మకంతో పన్నులు చెల్లిస్తూ జీవిస్తున్న ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం ప్రభుత్వ అనాలోచిత వైఖరికి నిదర్శనం అని ఆయన అన్నారు.

# ప్రతి ఒక్కరికి బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి చేయాలి

**ఎంసిహెచ్‌లో ఉన్న వెంటిలెటర్ ను సద్వినియోగం చేసుకోవాలి**
**జీజీహెచ్‌లో సిటీ స్కాన్‌ను అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలి**
**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం**



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 26 (నినాదం) :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఎంసిహెచ్ లలో రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్), ఎంసిహెచ్ లను సందర్శించి వాటి పరిధిలో నిర్మాణంలో ఉన్న పలు విభాగాలను పరిశీలించారు. జీజీహెచ్ ప్రాంగణంలో సదరం శిబిరం నిర్వహణ కోసం నిర్మిస్తున్న భవన పనులను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ నూతన సదరం క్యాంప్ భవనాన్ని మోడల్ భవనంగా తీర్చిదిద్దాలని, అందుకు తగ్గట్టుగా అక్కడికి వచ్చే వికలాంగులకు తగ్గ ఏర్పాట్లు చేయాలని, మంచి వైద్య సౌకర్యాలతో పాటు మౌలిక వసతులు కూడా కల్పించాలని ఆదేశించారు. అలాగే సీటీ స్కాన్ యంత్రం నిర్వహణ కోసం నిర్మాణంలో ఉన్న భవనం పనులను కూడా తనిఖీ చేసి పనులను వేగవంతం చేసి వీలైనంత త్వరగా భవనాల్ని అందుబాటులోకి తీసుకురావాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఈ సౌకర్యాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రస్తుతం సిటీ స్కాన్ కోసం రోగులు చాలా దూరం వెళ్లవలసి వస్తుందని, దీన్ని త్వరలో అందుబాటులోకి తీసుకు వస్తే ప్రజలకు చాలా దూరాభారం తగ్గడమే కాకుండా, సౌకర్యవంతంగా ఉంటుందని చెప్పారు. అదేవిధంగా జీజీహెచ్ ఆవరణలో కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించి పనులను వేగంగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి బంధువులు ఇబ్బందులు పడకుండా మౌలిక వస తులు మెరుగు పరచాలని సూచించారు. జీజీహెచ్‌లో పనిచేస్తున్న అందరూ ఉద్యోగులకు బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి రోజు బయోమెట్రిక్ హాజరు నివేదికలను సమర్పించాలని ఆసుపత్రి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్రమశిక్షణతో సేవలు అందించడమే లక్ష్యమని తెలిపారు.

**-ఎంసిహెచ్ లో చిన్న పిల్లల వార్డు తనిఖీ**

ఎంసిహెచ్ లోని చిన్నపిల్లల వార్డును తనిఖీ చేసిన కలెక్టర్ పిల్లలకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. అత్యవసర సమయంలో వినియోగించడానికి అందుబాటులో ఉన్న వెంటిలేటర్ సదుపాయం పనిచేస్తుందా లేదా అని ఆరా తీశారు. వెంటిలేటర్ పనిచేస్తుందని సిబ్బంది బదులు ఇవ్వగా, స్వయంగా కలెక్టర్ వెంటిలేటర్ సౌకర్యాన్ని దగ్గరి నుండి పరిశీలించారు. అత్యవసర నిమిత్తం ఆస్పత్రికి వచ్చే చిన్న పిల్లలకు వెంటిలేటర్ సద్వినియోగ పరచాలని ఆదేశించారు. అదేవిధంగా పోషకాహారం లోపంతో ఉండే చిన్నారులను సిఫారసు చేసే ఎన్ ఆర్ సి విభాగాన్ని పరిశీలించి అక్కడ చిన్నారులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించి రోగులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు.

**నూతన ఎస్సీ హాస్టల్ భవన నిర్మాణ పనుల పరిశీలన**

వనపర్తి జిల్లా కేంద్రంలోని పీర్లగుట్టలో నూతనంగా నిర్మిస్తున్న ఎస్సీ హాస్టల్ భవన నిర్మాణ పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. నూతన హాస్టల్ భవనంలో విద్యార్థులకు కల్పించే సదుపాయాలను పరిశీలించారు. మార్చి 10వ తేదీ కల్లా భవనాన్ని పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. చివరి దశలో ఉన్న నిర్మాణ పనులు వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాలని గుత్తేదారుకు ఆదేశించారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ మల్లికార్జున్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ఉమాదేవి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు

## ఆదమరిస్తే అధోగతే



**మహాదేవపూర్ ఫిబ్రవరి 26 (నినాదం):** జయశంకర్ భూపాల పల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో ని జాతీయ రహదారిపై జెన్ కో పైప్ లైన్ గేట్ వాల్ పై ఉన్న బిల్లలు తొలగిపోవడంతో ఆ మ్యాన్ హోల్డ్ ప్రమాదకరంగా మారింది. మండల కేంద్రంలో నుంoండి హనుమకొండ వెళ్లే జాతీయ రహదారి పక్కనే రైస్ మిల్ వద్ద ఈ గేట్ వాల్ ప్రమాదకరంగా మారింది. పశువులు సైతం ఇందులో పడే అవకాశం ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .వాహనదారులు ఆదమరిస్తే అధోగతే అవుతుందని వెంటనే దీని పై కప్పుసరి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మృతుడి కుటుంబానికి స్నేహ సేవా ఫౌండేషన్ ఆర్థిక చేయూత



**కమలాపూర్ ఫిబ్రవరి 26 (నినాదం) :** మండలంలోని కానిపర్తి గ్రామానికి చెందిన వేల్పుల ఓదెలు గతవారం క్రితం గుండెపోటుతో అకాల మృతి చెందారు. మృతుడి కుటుంబానికి అదే గ్రామానికి చెందిన స్నేహ సేవా ఫౌండేషన్ వారు గురువారం సంతాపం తెలిపి 50 కిలోల బియ్యం, 5 వేల రూపాయల నగదు అంద చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోడిగూటి చేరాలు, ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు మాజి ఎంపీడీఓ తొగరి హనుమయ్య,ముఖ్య సలహాదారు మాటూరి రమణా చారి,వర్కింగ్ ప్రెసిడెంట్ జనగాని సుమన్,ప్రధాన కార్యదర్శి నరెడ్ల సీతా రాంరెడ్డి,సహాయక కార్యదర్శి కాంద్రగుల ప్రసాద్ ,స్పోర్ట్స్ కార్యదర్శి కన్నెబోయిన కిరణ్ యాదవ్ ,గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు దొబ్బెట కిరణ్, యాదవ సంఘం అధ్యక్షులు తమ్మడబోయిన సంపత్, ఇసంపల్లి ప్రభాకర్, దాసరి ధనంజయ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం

**ప్రిన్సిపల్ వి వెంకటేషులు**



**సూర్యాపేట ప్రతినిధి ఫిబ్రవరి 26 (నినాదం) :** కళాశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని ఎస్వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ వి .వెంకటేషులు అన్నారు. గురువారం కళాశాలలో టాటా క్యాపిటల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్లేస్మెంట్ డ్రైవ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కార్యక్రమాన్ని హెచ్ఆర్ స్టేట్ మేనేజర్ ఎం మాలతి, విఘ్నేశ్వరన్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కళాశాలలో జాబ్ మేళా ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించి విద్యార్థులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని తెలిపారు. కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న 78 మంది విద్యార్థులు పాల్గొనగా 33 మంది సెలెక్ట్ అయ్యారని అన్నారు. ఏఐ టెక్నాలజీతో విద్యార్థులు సులభంగా అర్థం చేసుకోవచ్చని విద్య బోధనలో, కృత్రిమ మేధా సహకారం తీసుకోవడంతో, అనేక ప్రయోజనాలు ఉన్నాయని అధ్యాపకులకు సైతం సహాయ వ్యవస్థగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రీజనల్ స్టేట్ మేనేజర్ వి శ్రీనివాసరావు ఏరియా సేల్స్ మేనేజర్ జి ఉప్పయ్య తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి

**అభివృద్ధి పనుల్లో మరింత వేగం పెంచాలి**
**గోదావరి పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు చేయాలి**
**రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఇందిరమ్మ ఇండ్లను పూర్తిచేసి లబ్ధిదారులకు అందించే విధంగా సిద్ధం చేయాలని, జిల్లా లో వివిధ శాఖల లో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., ఎస్ పి సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఐటిడిఏ పి ఓ చిత్ర మిశ్రా లతో కలిసి మేడారం లోని హరిత హోటల్ లో మేడారం మాస్టర్ ప్లాన్, జంపన్న వాగు అభివృద్ధి పనులు, ఇందిరమ్మ నిర్మాణం, గోదావరి పుష్కరాల నిర్వహణ, వేసవికాలంలో త్రాగునీటి సరఫరా, సెంట్రల్ లైటింగ్, ఎన్ఆర్ఈజీఎస్ పనులు, పలు అభివృద్ధి పనులపై జిల్లాస్థాయి అధికారులతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసి లబ్ధిదారులతో గృహ ప్రవేశాలు నిర్వహించాలని అన్నారు. అదే విదంగా పూర్తయిన ఇండ్లకు డబ్బులు చెల్లించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మేడారంలో మరిన్ని శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టాలని, భక్తులకు ప్రశాంతమైన దర్శనం కల్పించే విధంగా గద్దెల చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని, ఆదివాసి పూజారులతో సమావేశాలు నిర్వహించి వారి సూచన సలహాలు మేరకు పటిష్టమైన మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని, మేడారం రహదారుల డివైడర్ మధ్య భాగంలో ప్లాంటేషన్ చేయాలని అన్నారు. అదేవిధంగా జంపన్న వాగులో నిరంతరం నీరు ప్రవహించేలా చూడడం కోసం జంపన్న వాగుపై చెక్ డ్యామ్ ల నిర్మాణం కోసం నిపుణులతో సర్వే నిర్వహించి ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా ప్రతిపాదనలు సిద్ధం చేసి అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నిధులను పకడ్బందీగా ప్రజల అభివృద్ధి కోసం వెచ్చించాలని, ములుగు జిల్లా కీర్తి ప్రతిష్టలను ప్రపంచ స్థాయిలో గుర్తింపు లభించే విధంగా అభివృద్ధి పరచాలని అన్నారు. వచ్చే ఏడాది 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని జిల్లాలోని ప్రధానమైన ఈ పుష్కర ఘాట్ ల వద్ద ప్రజల సౌకర్యార్థం పరిసరాల పరిశుభ్రతతో పాటు కనీస సదుపాయాలు భక్తులకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. గోదావరి పుష్కరాలకు ఈ ఘాట్ వద్ద భక్తులు పుణ్య స్నానాలకు తరలివచ్చే అవకాశాలు ఉన్నందున ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వాహనాల పార్కింగ్, మరుగుదొడ్లు, తాత్కాలిక గదులు, షామియానాలు వంటివి పక్కాగా అందుబాటులో ఉండాలన్నారు. భక్తులకు పూర్తి స్థాయిలో పటిష్ట భద్రత కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు పకడ్బందీ ప్రణాళికలతో ప్రతి ఒక్కరికి త్రాగునీరు అందించే విధంగా చూడాలని అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ లో కూలీల సంఖ్య పెరిగే విధంగా చూడాలని ఈ పథకం ద్వారా గ్రామానికి అవసరం అయ్యే పనులను ఎంపిక చేయాలన్నారు. కాగా ఏటూరు నాగారం ప్రాజెక్ట్ ఆఫీసర్ గా విధులు నిర్వర్తిస్తున్న చిత్ర మిశ్రా ఐఏఎస్ ను రాష్ట్ర ప్రభుత్వం కరీంనగర్ జిల్లా కలెక్టర్ గా ప్రమోట్ చేస్తూ బదిలీ ఉత్తర్వులు వచ్చిన సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఎండోమెంట్ అడిషనల్ కమిషనర్ సునీత, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు, ఆర్డీఓ వెంకటేష్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

## పోడు పట్టాలు వెంటనే మంజూరీ చేయాలి

**బీజేపీ మండల అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణచందర్**



**మహాముత్తారం, ఫిబ్రవరి 26(నినాదం):** మహాముత్తారం మండలంలో పోడు పట్టాలు వెంటనే మంజూరు చేయాలని, లావణి పట్టా భూములను ఒరిజినల్ పట్టాలుగా మార్చాలని బీజేపీ మండల అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణచందర్ డిమాండ్ చేశారు. మండలంలో అనేక గిరిజన పేద రైతు కుటుంబాలు సంవత్సరాలుగా పోడు భూములను సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నా వారికి ఇప్పటి వరకు హక్కు పట్టాలు మంజూరు కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై మండల తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. పోడు భూములను సాగు చేస్తున్న అర్హులైన గిరిజనులు పేద రైతులకు తక్షణమే పట్టాలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పట్టాలు లేకపోవడం వల్ల రైతులు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, అర్హులైన ప్రతి కుటుంబానికి పోడు పట్టాలు ఇచ్చి వారి భూమి హక్కులను రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం




**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 26 (నినాదం) :** గోపాల్ పేట మండలం పోల్కెపహాడ్ గ్రామానికి చెందిన చిన్నగుట్ట మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందాడు.ఈ విషయాన్ని గ్రామ మాజీ సర్పంచ్, ఉమ్మడి గోపాల్ పేట మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ మంద సత్యశీలా రెడ్డి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. మానవతా దృక్పథంతో స్పందించిన ఆయన వారి కుటుంబానికి రూ.5000 వేల ఆర్థిక సాయాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా అందించారు. అలాగే గ్రామ సర్పంచ్ నక్క బంగారయ్య యాదవ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన ఆ కుటుంబానికి రూ.2000 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో 10వ వార్డు సభ్యుడు వడ్డెమాన్ శివ, కాంగ్రెస్ నాయకులు ఎదుట్ల రవి,పానపాడు మహేష్, కేతేపల్లి మల్లేష్, ఆదిరాల మల్లయ్య, చెన్నగళ్ళ స్వామి, గువ్వల చెన్నయ్య, గ్రామస్తులు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# స్వేచ్ఛ, సమానతకు విద్యార్థులే మూలం




**మిర్యాలగూడ ఫిబ్రవరి 26 (నినాదం) :** అసమానతలు ,హింస దుఃఖం లేని , కుల మతాల అంతరాలు లేని శాంతి శాంతితో కూడిన సమతా సమాజాన్ని కలలుగన్న బుద్ధుడు ,జ్యోతిరావు పూలే,కబీర్లు తన గురువులుగా ప్రకటించుకున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారి స్ఫూర్తిలో రాసిన రాజ్యాంగ పు లక్ష్యాల సాధన విద్యా ర్థుల చేతుల్లోనే ఉందని మరో గ్రంథాలయ ఉద్యమ కారుడు కస్తూరి ప్రభాకర్ అన్నారు.డా ముప్వా రామారావు డాక్టర్ రాజు మాట్లాడుతూ బుద్ధునితో నా ప్రయాణం అన్న నాటకం అంబేద్కర్ పై చూపిన ప్రభావాన్ని , ఇవాల్టి అసమ సామాజిక స్థితిలో కొనసా గుతున్న దుఃఖానికి వేదన కు పీడనకు, కుల మత ఆధిపత్యాలకు పరిష్కారం చూపిన బుద్ధిని బోధనలు ఇవాల్టికి అవసరం ఉందని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ భీమార్జున్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కళాశాల బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొని మార్చి మూడున జరిగే బుద్ధునితో తో నా ప్రయాణం నాటకా న్ని చూసి స్ఫూర్తి పొందాల ని కోరారు. కళాశాల సీనియర్ అధ్యాపకులు వెంకటర మణ ,విద్యార్థి నాయకుడు అజయ్, తదితరులు పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు

## ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్‌కి ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు

**చింతపల్లి, ఫిబ్రవరి 26 ( నినాదం) :** ఆర్థికంగా వెనుకబడి, ప్రతిభావంతులైన పేద విద్యార్థులను ఉన్నత చదువులు చదువుకోవడానికి ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్ ఎంఎం ఎస్. ఉపకార వేతన పరీక్ష నిర్వహించడం జరుగుతుంది. అయితే ఈ పరీక్షలో స్థానిక ఆదర్శ పాఠశాలలో 8వ తరగతి చదువు తున్న గోపర్ల దివ్య , తేజశ్రీ లు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ అమ్తుల్ జమాల్ అస్రా హర్షం వ్యక్తం చేశారు. ఈ పథకం కింద ఎంపికైన విద్యార్థులకు 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు కేంద్ర ప్రభుత్వం ఏడాదికి ? 12,000 చొప్పున ఉపకార వేతనం అందిస్తుందని ఆమె తెలిపారు. కేంద్రం అందించే స్కాలర్షిప్ కు ఎంపికైన విద్యార్థులను , పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో పాటు ఆమె అభినందించారు.

## అనాధ శరణాలయానికి రూ.5వేల ఆర్థిక సహాయం



**కోదాడ, ఫిబ్రవరి 26 (నినాదం):** పట్టణ పరిధిలోని అశోక్ నగర్ లో గల శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల కేంద్రానికి కాసాని భారతమ్మ -నాగయ్యల జ్ఞాపకార్థం మండల పరిధిలోని కూచిపూడి కి చెందిన సర్పంచ్ కాసాని సంధ్య వెంకటేశ్వర్లు 5000 రూపాయలను గురువారం అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగుల కేంద్రంలోని పేద పిల్లలకు అన్నదానం నిర్వహించేందుకు ఆర్థిక సహాయం చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు తమకున్న దానిలో పేద ప్రజలను, అనాథలను ఆదుకునేందుకు ముందుకు రావాలని వారు కోరారు. ఉపసర్పంచ్ శెట్టి లక్ష్మయ్య, గంట లక్ష్మీనారాయణ, శెట్టి రామానాయుడు, శిరం శెట్టి ఉపేందర్, తరుణ్, రెడ్డబోయిన స్వామి.

# విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు తీరును సమగ్రంగా పరిశీలించారు. వంటగది పరిశుభ్రత, ఆహార పదార్థాల నిల్వ విధానం, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అనే అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను స్వయంగా తనిఖీ చేసి, అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. పోషకాహారం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. వంట సిబ్బంది పరిశుభ్రతను పాటించడంతో పాటు, ఆహార పదా ర్థాలు తాజావిగా ఉండేలా చూడాలని, గడువు ముగిసిన పదార్థాలను వినియోగించొద్దని ఆదేశించారు. భోజనం బావుంది ప్రతి రోజు ఇలానే చేయాలని వంట సిబ్బందిని అభినందించారు. పాఠశాలల్లో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పోషకాహారం అందించడంతో పాటు, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని తరచుగా పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేలా సమతుల ఆహారం అందించడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. విద్యతో పాటు ఆరోగ్యం కూడా ముఖ్యమని, విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలని, విద్యార్థులు మంచి అలవాట్లు అలవరచుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. అనంతరం హాస్టల్ పరిసరాలను పరిశీలించిన కలెక్టర్, భద్రతా పరమైన చర్యలపై దృష్టి సారించాలని, సీసీ కెమెరాల ఏర్పాటు చేయడంతో పాటు, ప్రహరీ గోడ పైభాగంలో ఫెన్సింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, పాఠశాల ప్రిన్సిపాల్ జీవరత్నం, పాఠశాల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోటంచలో నిత్యాన్న సత్రం ప్రారంభించిన ఎమ్మెల్యే



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** కోటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆవరణలో వాసవి ఆర్యవైశ్య నిత్యాన్న సత్రం గౌరవ అధ్యక్షుడు ఎర్రం సదాశివ శంకర్, అధ్యక్షుడు కాసం నాగరాజు, ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్రం అధ్యక్షుడు కాసం నాగరాజు మాట్లాడుతూ వివిధ ప్రాంతాలలో ఉన్న దేవస్థానాలలో నడుస్తున్న వైశ్య నిత్యాన్న సత్రాల మాదిరిగా కోటంచ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన పరిధిలో వాసవి వైశ్య నిత్యాన్న సత్రం నెలకొల్పాలనే సంకల్పంతో సేవా దృక్పథంతో ఈ సత్రాన్ని నెలకొల్పడం జరిగిందని వివిధ ప్రాంతాల నుండి వస్తున్నఆర్యవైశ్య కుల బంధువులు అందరు ఈ సత్రంలో ఏర్పరచిన భోజన వసతి సౌకర్యాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోటంచ దేవాలయ కమిటీ చైర్మన్ నాయినేని సంపత్ రావు, భూపాల్ పల్లి వ్యవసాయ కమిటీ చైర్మన్ గూటోజి కిష్టయ్య, కోటంచ సర్పంచ్ చాగంటి మొగిలి, తోపాటు ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## దిగాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ శాఖను ప్రారంభించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ ఫిబ్రవరి 26 (నినాదం):** మిర్యాల గూడలో గురు వారం దిగాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ మిర్యాల గూడ శాఖను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన సేవలను గాయత్రి బ్యాంక్ శాఖ అందించాలని కోరారు. మిర్యాలగూడ మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు, బ్యాంకు చైర్మన్, డైరెక్టర్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మిర్యాలగూడ నాయకులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



**వలిగొండ, ఫిబ్రవరి26 (నినాదం):** మండలంలోని కంచనపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ గంగారం రమేష్ మాతృమూర్తి గంగారం బుచ్చమ్మ అనారోగ్యంతో చెందింది. గురువారం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మొగుళ్ళ శ్రీనివాస్, రేపాక ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అరైవ్ అలైవ్ -2026 కార్యక్రమంలో భాగంగా...


# లారీ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం

**లాంగ్ డ్రైవింగ్ చేసేవాళ్ళు తప్పనిసరి విశ్రాంతి తీసుకోవాలి: జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్**





**నిర్మల్ ప్రతినిధి, ( సోన్ ) ఫిబ్రవరి26.( నినాదం):** రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై బాధ్యతాయుతమైన డ్రైవింగ్ అలవాట్లను పెంపొందించడం లక్ష్యంగా "అరైవ్ అలైవ్ – 2026" కార్యక్రమం కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఈరోజు సోన్ మండలం గంజాల్ టోల్ ప్లాజా వద్ద జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, లారీ డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా లాంగ్ ట్రక్ డ్రైవర్లకు సందేశం ఇస్తూ.. మీరు లాంగ్ డ్రైవింగ్ చేసేటప్పుడు ముఖం కడుక్కొని, కాసేపు ఆగి, రెస్ట్ తీసుకొని వెళ్ళాలని తెలియ జేశారు.ఈ సందర్భంగా వారికి, వాటర్ బాటిల్స్, టీ ఇచ్చి, డిఫెన్సివ్ డ్రైవింగ్ పై అవగాహన ఇవ్వడం జరిగింది.
లాంగ్ డ్రైవింగ్ చేసే సమయంలో ప్రతి 4–5 గంటలకు తప్పనిసరిగా విశ్రాంతి తీసుకోవాలని, మధ్యలో వాహనాన్ని సురక్షిత ప్రదేశంలో ఆపి రిఫ్రెష్ అయి మళ్లీ ప్రయాణం కొనసాగించాలని సూచించారు. అలసటతో డ్రైవింగ్ చేయడం ప్రమాదాలకు ప్రధాన కారణమని తెలిపారు. కావున లాంగ్ డ్రైవింగ్ చేసేవాళ్ళు తప్పనిసరి విశ్రాంతి తీసుకోవాలని, తద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు, భైంసా ఏఎస్పీ రాజేష్ మీనా ఐపీఎస్, నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్, సోన్ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ రెడ్డి, ఎస్ఐ లు గోపి,అశోక్, సిబ్బంది పెద్ద ఎత్తున లారీ డ్రైవర్లు పాల్గొన్నారు.



### ప్రపంచాన్ని చూడకముందే

# పసిపాప ప్రాణం తీసిన కులవివక్ష

**కమలహాసన్‌ను మించి నటిస్తున్న మంథని ఎమ్మెల్యే శ్రీధర్**

**పసిపాప మృతికి కారకులపై వెంటనే చర్యలు తీసుకోవాలే: మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**మంథని ఫిబ్రవరి 26( నినాదం)** నాగకర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న దేవాలయంలో దర్శనానికి వెళ్లిన చాకలి కులానికి చెందిన కుటుంబంపై కులవివక్షతో దాడి చేసి రెండు నెలల పసిగుడ్డు మృతికి కారకులైన వారిని తక్షణమే అరెస్ట్ చేసి చట్టపరంగా శిక్షించాలనే మంథని మాజీ ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. గురువారం మంథని పట్టణంలోని జ్యోతిరావు పూలే విగ్రహం నుంచి అంబేద్కర్ చౌరస్తా మీదుగా ఆర్టీఓ కార్యాలయం వరకు మౌన ర్యాలీ నిర్వహించి అనంతరం ఆర్డీవో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ మౌనిక దంపతుల కూతురు బేబీ మౌనిక ప్రపంచాన్ని చూడకముందే కులవివక్ష ఆ పసిపాప ప్రాణం తీసిందన్నారు. ఈ ఘటన మనం ఏ దశాబ్దంలో ఉన్నామో అర్థం కావడం లేదని, ఇంకా అనాగరికతలోనే ఉన్నామా అనే ఆలోచన కలుగుతుందని ఆయన వాపోయారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అధికారంలోకి వచ్చినా అప్పుడు తన నైజాన్ని చూపుతుందని, ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉంటాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 24నెలలో 48మందిచనిపోయారని వారికి కనీసం పరిహారం అడుగడానికి అవకాశం లేకుండా పోలీసులు మార్చురీ పడేస్తున్నారని, రక్తం కనబడకుండా సర్ఫ్ వేసి కడిగి ఆనవాళ్లు లేకుండా మంథని ఎమ్మెల్యే ఘనకీర్తి సాధించాడన్నారు. కులాలను పుట్టించిన కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అధికారంలోకి వచ్చినా కులాల మధ్య వైశమ్యాలను లేపడం అవమానపర్చడం సాధారణమైందన్నారు. సీఎంగా హోం మినిష్టర్‌గా ఉన్న రేవంత్‌రెడ్డి ఈ సంఘటనపై స్పందించకపోవడం బాధాకరమన్నారు. ప్రత్యక్షంగా ఉన్న ఎనిమిది మందిని అరెస్ట్ చేయకుండా కాపాడటం, చనిపోయిన వారి కుటుంబంపై కేసులు పెట్టించడం, వాళ్లకు వాళ్లే గలాటా సృష్టించి మళ్లీ దానిని బాధితులను బాధ్యులను చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర నలుమూలలో ఇలాంటి ఘటనలే జరుగుతాన్నాయని, పోలీసులు పూర్తిగా కాంగ్రెస్ కండువాలు కప్పుకుని పనిచేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పసిపాప మృతిలో బాధ్యులైన వారిని వెంటనే అరెస్ట్ చేసి బాధితులకు న్యాయం చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,ఫిబ్రవరి 26, (నినాదం):** జిల్లాలో జరుగుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల, టి.జి.ఎస్.డబ్ల్యూ. రెసిడెన్షియల్ పాఠశాల/జూనియర్ కళాశాల (బాలికలు) లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించి ఇంటర్మీడియట్ పరీక్షల తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మార్చి 16వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఇందు కొరకు జిల్లాలో 23 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రథమ సంవత్సరంలో జనరల్ 5 వేల 372 మంది, ఒకేషనల్ 888 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో జనరల్ 5 వేల 227 మంది, ఒకేషనల్ 830 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు నిర్వహించాలని, పరీక్ష సమయంలో 163 బి. ఎన్. ఎస్. ఎస్. సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష సమయానికి అనుకూలంగా టి.జి.ఎస్.ఆర్.టి.సి. అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులు పర్యవేక్షించాలని, ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, ప్రశ్నా, జవాబు పత్రాల సురక్షిత రవాణా కొరకు తపాలా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం

**నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం శంకుస్థాపన**

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**




**సుల్తానాబాద్, ఫిబ్రవరి 26 (నినాదం):** గ్రామాలలో మౌలిక వసతులు కల్పించడమే తన లక్ష్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ర్యాకల్ దేవ్ పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణం కోసం 20 ల క్షల రూపాయల నిధులతో శంకుస్థాపన చేసి భూ మి పూజ చేసి పనులు ప్రారంభించిన అనంతరం 5 లక్షల రూపాయల నిధులతో అంగన్వాడీ భవ నం రినివేషన్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామాలలో జరిగే అభి వృద్ధి పనులలో నాణ్యత ప్రమణాలు పాటించేలా అధికారులను నిలదీయాలని ప్రజలకు సూచిం చారు. గ్రామంలో అనేక అభివృద్ధి పనులతో పా టు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన

# మున్సిపల్ వైస్ చైర్మన్ అంతటి పుష్పలత




**సుల్తానాబాద్, ఫిబ్రవరి 26 (నినాదం):** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, పెద్దపల్లి గ్రం థాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ తో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలు వాతో సత్కరించారు. అనంతరం జిల్లా క లెక్టర్ తో సుల్తానాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి ప్రణాళిక గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ ము న్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఎన్నికైన సందర్భంగా ఘనంగా సన్మానించారు.

# గాంధీనగర్ కావేరి నగర్‌లో ముమ్మరంగా డ్రైనేజీ పూడికతీత పనులు

**కౌన్సిలర్ కత్తి నరేందర్**

**నిర్మల్ ప్రతినిధి, ఫిబ్రవరి 26 (నినాదం):** పట్టణంలోని 1వ వార్డు పరిధిలో గల గాంధీనగర్, కావేరి నగర్ కాలనీలలో శుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ డ్రైనేజీల పూడికతీత కార్యక్రమం నిర్వహించారు.



గత కొంతకాలంగా ఈ ప్రాంతాల్లోని మురికి కాల్వల్లో పూడిక పేరుకుపోయి మురుగునీరు నిలిచిపోవడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన వార్డు కౌన్సిలర్ కత్తి నరేందర్, మున్సిపల్ అధికారుల సహకారంతో జేసీబీ యంత్రాన్ని తెప్పించి కాల్వలను క్లీన్ చేయించారు. పేరుకుపోయిన చెత్తాచెదారం, పూడికను తొలగించి మురుగునీరు సాఫీగా వెళ్లేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. వర్షాకాలం దృష్ట్యా దోమల వ్యాప్తి చెందకుండా, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ పారిశుధ్య పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జవాన్ ఖాజా, రమేష్, మున్సిపల్ సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ కార్పొరేటర్ల ప్రమాణస్వీకారోత్సవం

**యైటింక్లయిన్ కాలనీ, ఫిబ్రవరి 26, (నినాదం):** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లలో గెలుపొందిన భారత రాష్ట్ర సమితి కార్పొరేటర్లతో గురువారం నగర మేయర్ మహంకాళి స్వామి ప్రమాణ స్వీకారం చేయించారు. యైటింక్లయిన్ కాలనీలోని 15వ డివిజన్ బుర్ర శశికళ ముత్యాలు గౌడ్, 16వ డివిజన్ మండల రమ కిషన్ రెడ్డి, 20వ డివిజన్ తాళ్ల చిన్న రాజయ్యలతో పాటు కార్పొరేషన్ పరిధిలోని పలువురు కార్పొరేటర్స్ ప్రమాణ స్వీకారం చేశారు. బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, బిఆర్ఎస్ అభిమానులు, కార్యకర్తలు, నగర పాలక అధికారులు, సిబ్బందితో పాటు పారిశ్రామిక ప్రాంతంలోని పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

# అవినీతి రహిత పాలన అందిస్తాం

**అభివృద్ధికి జర్నలిస్టులు సహకరించాలి**

**మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ వైస్ చైర్మన్ ముసుకుల మహేందర్ రెడ్డి**




**మంథని, ఫిబ్రవరి 26 (నినాదం)** మంథని మున్సిపల్ లో అవినీతి రహిత పాలనను అందిస్తామని మంథని అభివృద్ధికి జర్నలిస్టులు సహకరించాలని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముసుకుల సహేందర్ రెడ్డిలు అన్నారు. గురువారం మంథని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డిలను జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టులు ఎంతో కీలకమైన వ్యక్తులని ఎక్కడ ఎలాంటి సంఘటన జరిగిన వారికే ముందుగా తెలుస్తుందన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి జర్నలిస్టులు ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. జర్నలిస్టులు పట్టణంలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఎంపికలో అర్హులను గుర్తించేందుకు సహకరించాలన్నారు. జర్నలిస్టుల సహకారం తో మంథని పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అనంతరం జర్నలిస్టులతో కలిసి అల్పాహారం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంకరి కుమార్, ఉపాధ్యక్షులు బర్ల సంపత్, ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, సహాయ కార్యదర్శి గంధం ఆంజనేయులు, కోశాధికారి తగరం రాజు, సీనియర్ జర్నలిస్టులు కొమురోజు మారుతి, కొమురోజు చంద్రమోహన్, అంకరి ప్రకాష్, కంది కృష్ణారెడ్డి, ఆర్ల బాపు, పెండ్యాల రాంకుమార్, లక్కాకుల నాగరాజు, బాసాని సాగర్, ఒజ్జల శ్రీనివాస్, లింగాల సురేష్, దొరగొర్ల రవీందర్, కేసారపు రవి, బండారి సమ్మయ్య తో పాటు పలువురు పాల్గొన్నారు.



### కార్పొరేషన్ సమగ్రాభివృద్దే లక్ష్యంగా

# ప్రణాళికాబద్ధంగా కృషి

**రామగుండం మేయర్ మహంకాళి స్వామి**

**టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఎమ్మెల్యే సమక్షంలో బాధ్యతల స్వీకరణ**

**యైటింక్లయిన్ కాలనీ, ఫిబ్రవరి 26, (నినాదం):** రామగుండం కార్పొరేషన్ సమగ్రాభివృద్దే లక్ష్యంగా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మార్గనిర్దేశకంలో ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తానని నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ లో గురువారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు, కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, మక్కాన్ సింగ్ సేవా సమితి చైర్మన్ మనాలి ఠాకూర్ ల సమక్షంలో మేయర్ గా పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అయన మాట్లాడుతూ... కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్ల సమగ్రాభివృద్దే లక్ష్యంగా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మార్గనిర్దేశకంలో ప్రణాళికాబద్ధంగా ముందుకుసాగుతానని పేర్కొ న్నారు. ఎలాంటి అవినీతి అక్రమాలకు తావు లేకుండా అవినీతి రహిత పాలనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమం, డివిజన్లలో సౌకర్యాల ఏర్పాటు, మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ చూపుతానన్నారు. ప్రజలు ఎలాంటి సమస్యకైనా మధ్యావర్తులను ఆశ్రయించకుండా నేరుగా నగర పాలక అధికారులతో పరిష్కరించుకోవాలని సూచించారు. మేయర్ కు ఖని పారిశ్రామిక ప్రాంత ప్రముఖులు, కాంగ్రెస్ దాని అనుబంధ సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.



# హమాలి కార్మికులకు కూలీ రేట్లు పెంచాలి

**నిర్మల్ ప్రతినిధి,(దస్తురాబాద్) ఫిబ్రవరి 26 (నినాదం):** హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించి, కూలీ రేట్లు పెంచాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేశ్ డిమాండ్ చేశారు. గురువారం కడెం మండల కేంద్రంలో జరిగిన హమాలీ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లావ్యాప్తంగా హమాలీలకు ఒకే రకమైన రేట్లు ఉండాలని, ఎరువుల బస్తా లోడింగ్–అన్ లోడింగ్‌కు రూ. 15 చెల్లించాలని కోరారు. ప్రభుత్వం వెంటనే వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి, కార్మికులకు రూ. 6 వేల పెన్షన్ అందించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం కడెం మండల నూతన హమాలీ కమిటీని ఎన్నుకున్నారు.

# గల్ఫ్ బాధిత కుటుంబానికి శ్రీహరి రావు పరామర్శ

**నిర్మల్ ప్రతినిధి, (నర్సాపూర్ జి) ఫిబ్రవరి 26 ( నినాదం):** నర్సాపూర్ (జి)లోని ఉమామహేశ్వర్ సోదరుడు ఇటీవల మరణించడం తో కీ"శే "సి.మోహన్ రావు గారి కుటుంబాన్ని, గాదే సంతోష్,గారి బావ కీ "శే "లింబాద్రి గారి కుటుంబలను పరామర్శించడం జరిగింది... ఈ కార్యక్రమంలో నిర్మల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కుచాడి శ్రీహరి రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, నర్సాపూర్ సర్పంచ్, మండల ప్రెసిడెంట్ ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ ఎంపీపీరమేష్, కాంగ్రెస్ ముఖ్య నాయకులు అజీమ్,ప్రభాకర్, అయిటి మహేష్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు & కార్యకర్తలు పాల్గొన్నారు.



# సింగరేణి మనుగడను అడ్డుకునేందుకు సర్కార్ కుట్రలు

**కార్మికుల జీవితాలతో ఆడుకున్న బిఆర్ఎస్, కాంగ్రెస్**

**ద్వంద్వ వైఖరితో పరిశ్రమ నిర్వీర్యానికి పన్నాగం: బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి సత్తయ్య**

**యైటింక్లయిన్ కాలనీ, ఫిబ్రవరి 26, (నినాదం):** నవరత్న సంస్థలలో ఒకటై 136 ఏళ్ల చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ మనుగడ పై రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ కుట్రలకు వ్యవహరించే పద్ధతిని, సంస్థను నిర్వీర్యం చేసే కుట్రలను ఉపసంహరించుకోవాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్(బీఎంఎస్) రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు.గురువారం రామగుండం రీజియన్–3 డివిజన్ పరిధిలోని ఓసీపీ–1 సీహెచ్ పి ఆవరణలో ఏర్పాటు చేసిన ద్వార సమావేశానికి యూనియన్ ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణితో కలిసి ముఖ్య అతిధిగా హాజరై పాల్గొని మాట్లాడారు. గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు సింగరేణి సంస్థను ఆర్థిక వనరుగా మార్చుకొని, కార్మికుల కష్టా జీతాన్ని యద్దేచ్ఛగా దోపిడీ చేశాయని ఆరోపించారు. పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు.. సంస్థ పరిరక్షణకై ఉద్యమలకు సిద్ధం కావాలన్నారు. తమ రక్తాన్ని చమట చుక్కలుగా మార్చి జాతీయ సంపదైన బొగ్గును ఉత్పత్తి కోసం సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్న కార్మికులు సైన్యంతో సమానమని అన్నారు.సంస్థలో రాజకీయ జోక్యం మిత్తిమీరిపోయిందని అన్నారు. సుదీర్ఘమైన చరిత్ర కలిగిన సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కార్మికులు తెగించి కొట్లాడే తత్వం ఉంటుందని ఆ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గ్రహించి జోక్యం మానుకోవాలని అన్నారు. కమీషన్లు, కాంట్రాక్టుల కోసం గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు.. ఆ సంస్థ కార్మికుల రక్తాన్ని పీల్చి, వారి జీవితాలతో ఆడుకున్నాయని ఆరోపించారు. నైని గనుల వ్యవహారంలో సగం పాపం బీఆర్ఎస్, మరో సగం కాంగ్రెస్ దని ఆయన ఆరోపించారు. నేటి సింగరేణి పరిస్థితికి, నైని బొగ్గు గనుల అవకతవకలకు కాంగ్రెస్ పార్టీతో పాటు బీఆర్ఎస్ కూడా బాధ్యత వహించాల్సిందేనన్నారు. సింగరేణి, నైని బొగ్గు



గనుల టెండర్ల రద్దు వ్యవహారం కాంగ్రెస్ చేస్తున్న దోపిడీ పాలనకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులు, వారి సొంత మనుషులు, బంధుమిత్రులకే బొగ్గు గనులు, కాంట్రాక్టులు కట్టబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ హయాంలో కూడా సింగరేణి కాంట్రాక్టులు వారి సొంత మనుషులకే ఇచ్చారని ఆరోపించారు. గోదావరి పరివాహక ప్రాంతం గోలేటి నుండి సత్తుపల్లి వరకు ఆరు జిల్లాలలో అపారమైన బొగ్గు నిల్వలు ఉన్నాయని, అన్వేషణ విభాగం,సర్వే డిపార్ట్‌మెంట్ నివేదికలు చెబుతున్నాయని అన్నారు. ఖనిజ సంపద తెలంగాణ ప్రాంత గని కార్మికుల ఆత్మగౌరవ సంపదన్నారు. సంస్థ అభివృద్ధికి, దేశ ప్రగతికి భూగర్భం నుండి వచ్చే సంపదను రాష్ట్ర ప్రభుత్వం ద్వంద వైఖరితో సింగరేణి పరిశ్రమ నిర్వీర్యం చెసే కుట్రలను ఉపశమహరించుకోవాలని పేర్కొన్నారు.అలాగే తెలంగాణ స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్, నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్, మహారాష్ట్ర స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్, కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్, తమిళనాడు స్టేట్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్, తెలంగాణ స్టేట్ పవర్ కోఆర్డినేషన్ కమిటీ ఎలక్ట్రిసిటీ సంస్థలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన విద్యుత్తు, బొగ్గు బకాయిలు రూ.51,149వేల కోట్ల యుద్ధ ప్రతిపాదికన చెల్లించాలని, ఈ దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో బలమైన అత్యధిక సభ్యత్వం కలిగిన జాతీయ భావాలు కలిగిన మొదటి ప్రాధాన్యత సంఘంగా, కార్మికుల సంక్షేమం, సామాజిక భద్రత, విద్య వైద్యం కోసం నూతన బొగ్గు గనుల సాధనతో సింగరేణి సంస్థ పురోగతికి కార్మికులను చైతన్య పరుస్తూ పనిచేస్తున్న ఏకైక సంఘం బీఎంఎస్ అని తెలిపారు.యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి పొన్నమనేని వేణుగోపాల్ రావు, పిట్ సెక్రటరీ జబ్బార్ లాల్ అధ్యక్షతన జరిగిన ఈ గేట్ మీటింగ్ లో సెంట్రల్ సెక్రటరీ మదాసి రవీందర్, అసిస్టెంట్ సెక్రటరీ తడగొండ నర్సయ్య, మినుగు సంతోష్, పాక కృష్ణ, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ నుండి పూరి జగన్నాథ్‌కు ప్రత్యేక బస్సు

**డి ఎం పండరి**

**నిర్మల్ ప్రతినిధి, ఫిబ్రవరి 26 (నినాదం):** ఆర్టీసీ నిర్మల్ నుండి ఒడిస్సాలో గల పూరి జగన్నాథ్ కు ప్రత్యేక బస్సు నడుపుతున్నట్లు డిపోమేనేజర్ కే పండరి తెలిపారు. ఈ బస్సు మార్చి 8వ తేదీ నిర్మల్ బస్టాండ్ నుండి మధ్యాహ్నం 2 గం!!కు బయలుదేరి 9 వ తేదీ రోజు అన్నవరం, సింహాచలం, అర్సవెల్లి, దర్శనాల అనంతరం పూరి జగన్నాథ్‌లో బస 10తేదీ పూరి జగన్నాథ్ ఆలయం, కోనార్క్ సూర్య టెంపుల్ దర్శనమ్ అనంతరం విశాఖపట్నం, నుండి ద్వారకా తిరుమల వెళ్తుంది. తిరిగి నిర్మల్ కు13 వ తేదీ రోజు ఉంటుందని డిపోమేనేజర్ పేర్కొన్నారు. ఇదివరికే నిర్మల్ నుండి 2 బస్సులు వెళ్ళాయి. భక్తుల కోరిక మేరకు ఈ బస్సు పెట్టడం జరిగింది. టికెట్ బుక్ చేసుకునే వారు మా అధికారిక వెబ్సైట్ tgsrtcbus.in లేదా మన నిర్మల్ బస్టాండ్ కౌంటర్ లో తీసుకోవాలని ఆయన తెలిపారు.మరిన్ని వివరాలకు 9959226003, లేదా 7382842582 లో సంప్రదించాలని కోరారు.

# సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించేందుకు కృషి చేయాలి

## పశుసంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి








**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 26 (నినాదం)**

మున్సిపాలిటీ పరిధిలో ఉన్న సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించేందుకు అధికారులు, కౌన్సిలర్లు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడలు, యువజన శాఖల మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశించారు.గురువారం వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయ సమావేశం మందిరం లో కొత్తగా ఎంపికైన వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు, సిబ్బందితో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో విద్యుత్ సమస్య, మంచినీటి సమస్య, పారిశుధ్యం సమస్యలు లేకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపాలిటీలో సాయంత్రం 6.00 గంటలకు వీధి దీపాలు వెలగాలని, ఉదయం 6 గంటలకు ఆఫ్ కావాలని సూచించారు. మధ్యాహ్నం సమయంలో వీధి దీపాలు వెలగడం, రాత్రి వీధి దీపాలు వెలగకపోవడం వంటి సమస్యలు లేకుండా చూడాలని అందుకు అవసరమైన విద్యుత్ సామాగ్రి అడిగితే వెంటనే మంజూరు చేయిస్తానని అన్నారు. లో ఓల్టేజ్ ఇబ్బంది ఎక్కడ ఉండకుండా చూసుకోవాలని సూచించారు.ఒక్కో వార్డు ఆఫీసర్ ను వార్డులో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చారు.తాగు నీరు సమస్య లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ప్రతివారం వార్డు ఆఫీసర్లు, కౌన్సిలర్లు సమావేశం ఏర్పాటు చేసుకొని సమస్యల పరిష్కారానికి సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు.డ్రైన్ లు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, పారిశుధ్యం విషయంలో నిర్లక్ష్యం వీడాలని, దోమల బెడద లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపాలిటీలో తాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేపట్టాలని, అందుకు అవసరమైన నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన ప్రభుత్వ వైద్య సేవలు అందించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని ఆదేశించారు. ఆత్మకూరులో ఇప్పటికే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లు పూర్తి అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని,అన్ని పూర్తి అయితే మరో 152 ఇళ్లు మంజూరు చేస్తానని తెలిపారు.అధికారులు అంకితభావంతో పనిచేయాలని చెప్పారు. అధికారులకు తమ పనిమీద పట్టు లేకుంటే మాత్రం చర్యలు తప్పవని అధికారులు, సిబ్బందిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ నాగమణి, వైస్ చైర్ పర్సన్ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ శశిధర్, కొత్తగా ఎంపికైన మున్సిపల్ కౌన్సిలర్లు, తహసిల్దార్ చాంద్ పాషా, ఎంపీడీఓ, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# గోదావరి పుష్కరాల నిర్వహణకు ప్రతిష్ట ప్రణాళికలు రూపొందించాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్ ప్రతినిధి, ఫిబ్రవరి 26 (నినాదం):**

గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రానున్న గోదావరి పుష్కరాలు నిర్వహణకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంను దర్శించుకోవడానికి, అలాగే గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ప్రాంతాల వారీగా పార్కింగ్ సౌకర్యాలు కల్పించాలని, పుణ్యస్నానాలకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా చూడాలని ఆదేశించారు. భక్తులకు వసతి, త్రాగునీరు, శాశ్వత, మొబైల్ టాయిలెట్లు, లైటింగ్ తదితర మౌలిక సదుపాయాలు సమకూర్చాలని పేర్కొన్నారు. పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం చేపట్టాలని, జిల్లాలోని అన్ని పుష్కర ఘాట్ల వద్ద తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. చేపట్టిన పనులను సంబంధిత శాఖల అధికారులు సంయుక్తంగా పరిశీలించాలని తెలిపారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, పుష్కరాల సందర్భంగా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని, పటిష్ట నిఘా ఉంచుతామని వివరించారు. భక్తులు సౌకర్యవంతంగా పుణ్యస్నానాలు పూర్తి చేసుకునేలా పోలీసు శాఖ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఏఎస్పీలు రాజేష్ మీనా, సాయికిరణ్, డిపివో శ్రీనివాస్, ఈఈ ఆర్‌డబ్ల్యూఎస్ సందీప్, బాసర ఆలయ ఈవో విజయ రామారావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజాప్రభుత్వంలో మహిళ సాధికారతకు అధిక ప్రాధాన్యత

## అన్ని రంగాల్లో హక్కులు కల్పించేలా పథకాల అమలు

### కోటి మంది మహిళలకు కోటి చీరల పంపిణీ చేస్తున్నాం: మంత్రి సీతక్క

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో(నినాదం):**

మహిళ సాధికారతకు ప్రజా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, మహిళలకు అన్ని రంగాలలో అభివృద్ధి లోకి తీసుకురావడానికి ప్రత్యేక పథకాలను అమలు చేస్తున్నామని, కోటి మంది మహిళలకు కోటి చీరలను పంపిణీ చేస్తున్నామని , వయో వృద్ధులకు భరోసా కల్పించడం కోసం 60 సంవత్సరాలు నిండిన వృద్ధులకు ప్రత్యేక మహిళా సంఘాలను ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం గోవిందరావుపేట మండలం పసర గ్రామంలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా 10 లక్షల రూపాయల నిధులతో ఇందిరా మహిళా శక్తిలో భాగంగా గ్రామ సంఘాల భవనాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం మహిళా సంఘాల ఉన్నతి తెలంగాణ ప్రగతి అనే లక్ష్యంతో మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి పథం లోకి తీసుకురావడానికి ఇందిరా మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తున్నామని ఈ పథకం ద్వారా అనేకమంది మహిళలు వివిధ వ్యాపార రంగాలలో రాణిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామాలలో ఉండే మహిళా సంఘాలు సమావేశాలకు నిర్వహించుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో వారికి శాశ్వత భవనాలు నిర్మించాలని దానిలో భాగంగానే జిల్లాకు దాదాపు 42 శాశ్వత భవనాలు మంజూరు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. మేడారం శ్రీ సమ్మక్క సారమ్మ మహా జాతరలో మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు ప్రత్యేకంగా స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, వీటి ద్వారా వారికి రెట్టింపు ఆదాయం లభించిందని , మహిళలు స్వశక్తితో ఎదగడానికి వారికి సకాలంలో వడ్డీ లేని రుణాలు మంజూరు చేసి ఆర్థిక అభివృద్ధికి పాటుపడడం జరుగుతుందని పేర్కొన్నారు. 60 సంవత్సరాలు నిండిన మహిళలకు కూడా ప్రత్యేక సంఘాలను ఏర్పాటు చేయడమే కాకుండా సంఘంలోని సభ్యులు ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయలు ఆర్థిక బీమా కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



**వనదేవతలను దర్శించుకున్న మంత్రి...**

ములుగు జిల్లా ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ వన దేవతలను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క దర్శించుకున్నారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., ఎస్ పి సుధీర్ రామ్ నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఎండోమెంట్ అడిషనల్ కమిషనర్ సునీత, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్డీఓ వెంకటేష్, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

**కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన మంత్రి...**

ములుగు జిల్లా ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారంలోని హరిత హోటల్ లో ఎస్ ఎస్ తాడ్వాయి మండల పరిధిలోని 25 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., ఎస్ పి సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఐటిడిఏ పి ఓ చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్డీఓ వెంకటేష్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పర్సనల్ లైఫ్‌లోనూ
# కియారా సక్సెస్

సినిమా ఇండస్ట్రీలో కొంతమంది హీరోయిన్లు సక్సెస్ ట్రాక్ కంటిన్యూ చేస్తూ పర్సనల్ లైఫ్‌ను కూడా ఎంతో ఎంజాయ్ చేస్తుంటారు. అలా ప్రొఫెషనల్, పర్సనల్ కెరీర్‌లో ఏ లోటూ లేకుండా ఆడియన్స్‌ని ఎంటర్‌టైన్ చేస్తున్న హీరోయిన్ కియారా అద్వానీ). అందంతో పాటు యాక్టింగ్ టాలెంట్‌తో ప్రేక్షకులకు అట్రాక్ట్ చేసే ఈ నటి ప్రస్తుతం బాలీవుడ్ బిజీ భామల్లో ఒకరిగా మారిపోయింది. హిందీతో పాటు తెలుగులోనూ సినిమాలు చేస్తున్న కియారా.. ఒక పక్క సినిమాలు, యాడ్స్ చేస్తూనే మరోవైపు లగ్జరీ లైఫ్ ఎంజాయ్ చేస్తోంది. రామ్‌చరణ్ హీరోగా నటించిన 'వినయ విధేయ రామ', గేమ్ ఛేంజర్ సినిమాలతో పాటు మహేశ్ బాబుతో 'భరత్ అనే నేను'లో నటించి తెలుగు ఆడియన్స్‌ని కియారా అద్వానీ దగ్గరైంది. అందంతో పాటు యాక్టింగ్ టాలెంట్ ఆమె సొంతం. 1992, జులై 31న ముంబైలో కియారా జన్మించింది. ఈ బ్యూటీ అసలు పేరు అలియా అద్వానీ. తండ్రి జగదీప్ అద్వానీ బిజినెస్‌మ్యాన్ కాగా, తల్లి జెనీవీవ్ జాఫ్రీ టీచర్. కియారా ముంబైలోని కేథడ్రల్, జాన్ కానన్ స్కూల్‌లో స్కూలింగ్, తర్వాత జై హింద్ కాలేజీలో మాస్ కమ్యూనికేషన్ డిగ్రీ కంప్లీట్ చేసింది. అయితే ఆమె బంధువులు సినీ ఇండస్ట్రీలో ఉండటంతో చిన్నప్పటి నుంచే బాలీవుడ్ గ్లోరీ, గ్లామర్‌కి అట్రాక్ట్ అయ్యింది.కియారా 2014లో 'ఫగ్లీ' మూవీతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత 2016లో వచ్చిన స్పోర్ట్స్ బయోపిక్ 'ఎం.ఎస్ ధోనీ : ది అన్‌టోల్డ్ స్టోరీ'లో ఇంపార్టెంట్ క్యారెక్టర్ చేసి సక్సెస్ ట్రాక్‌లోకి వచ్చింది. లస్ట్ స్టోరీస్‌లో (2018) పోషించిన అన్ సాటిస్‌ఫైడ్ లైఫ్ పార్ట్‌నర్ క్యారెక్టర్‌తో తనలోని టాలెంట్‌ని బయటపెట్టింది. ఇక షాహిద్ కపూర్‌తో కలిసి సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించిన 'కబీర్ సింగ'లో ప్రీతి క్యారెక్టర్ హైలెట్. గుడ్ న్యూజ్, షేర్షా, భూల్ భూలైయా 2, జగ్ జగ్ జీయో, సత్యప్రేమ్ కి కథ వంటి మరెన్నో చిత్రాలు చేసింది. డాన్ 3, టాక్సిక్ మూవీల్లోనూ నటిస్తోంది.కియారా కాంటెంపరరీ లైఫ్‌స్టైల్ తన క్యారెక్టర్‌ని రిఫ్లెక్ట్ చేస్తుంది. ఆమె బాలీవుడ్ హీరో సిద్దార్థ్ మల్హోత్రాను లవ్ మ్యారేజ్ చేసుకుంది.

NINADAM CINEMA

## విష్ణు విన్యాసం ఈవెంట్‌లో
# నవ్వులే నవ్వులు

టాలీవుడ్‌లో తనదైన కామెడీ టైమింగ్, సహజ నటనతో ప్రేక్షకులను అలరించే హీరో శ్రీవిష్ణు మరోసారి నవ్వుల పండుగ పంచడానికి సిద్ధమయ్యారు. ఆయన హీరోగా నటించిన తాజా చిత్రం 'విష్ణు విన్యాసం'. పూర్తి వినోదాత్మకంగా తెరకెక్కిన ఈ సినిమా రేపు ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం ప్రమోషన్ల వేగాన్ని పెంచింది. తాజాగా నిర్వహించిన ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో శ్రీవిష్ణు తనదైన శైలిలో చేసిన సందడి అందరి దృష్టిని ఆకర్షించింది.ఈవెంట్‌కు శ్రీవిష్ణు చేతిలో ఓ కోతి బొమ్మను పట్టుకుని రావడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. స్టేజ్‌పై కూడా ఆ బొమ్మను వెంట ఉంచుకోవడంతో, దీని వెనుక ఉన్న కథేంటని అందరూ ఆసక్తిగా ఎదురుచూశారు. దీనిపై శ్రీవిష్ణు స్పందిస్తూ సరదా వ్యాఖ్యలు చేశారు. "ఈ రోజు నా గ్రహస్థితి బాగోలేదని ఓ జ్యోతిష్యుడు చెప్పారు. అందుకే ఓ కోతి పిల్ల పక్కన ఉంటే అంతా మంచి జరుగుతుందని సలహా ఇచ్చారు. అయితే నిజమైన కోతిని తెచ్చుకుంటే కరుస్తుందేమోనన్న భయంతో ఈ బొమ్మను తీసుకొచ్చాను" అంటూ నవ్వులు పూయించారు.





## టాక్సిక్ కోసం యష్
# క్రేజీ మేకోవర్

పాన్ ఇండియా స్టార్, అందులోనూ రాకింగ్ స్టార్ యష్ అనగానే.. ఆ పొడవాటి జుట్టు, గుబురు గడ్డం, ఊరమాస్ లుక్ టక్కున కళ్లముందు మెదులుతాయి. కేజీఎఫ్ సిరీస్ నుంచి దాదాపు ఎన్నో ఏళ్లుగా అదే లుక్ మైంటైన్ చేసిన యష్.. ఎట్టకేలకు ఆ ఐకానిక్ స్టైల్‌కి ఎండ్ కార్డ్ వేశాడు. గీతూ మోహన్‌దాస్ డైరెక్షన్‌లో వస్తున్న తన అప్‌కమింగ్ మూవీ 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స' కోసం పూర్తిగా మేకోవర్ అయ్యాడు. జుట్టు, గడ్డం ట్రిమ్ చేయించుకుంటూ న్యూ లుక్‌లోకి మారుతున్న ఓ మేకింగ్ వీడియోను తాజాగా రిలీజ్ చేయగా.. ఇప్పుడది సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. అందులో తన భార్య రాధికా పండిట్ యష్ గడ్డాన్ని పట్టుకుని.. "ఫైనల్లీ.. ఈ గడ్డానికి, జుట్టుకి విముక్తి దొరికింది" అంటూ ఎమోషనల్ అవ్వడం ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటోంది.



# ఒక్కటైన విజయ్- రష్మిక

విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న (విరోష్) పెళ్లి వేడుకలు రాజస్థాన్ ఉదయపూర్‌లోని మెమెంటోస్ (ఎకాయా ఉదయపూర్) హోటల్‌లో ఘనంగా జరుగుతున్నాయి. సరిగ్గా ఉదయం 10 గంటల 10 నిమిషాలకు రష్మిక మెడలో విజయ్ దేవరకొండ మూడు ముళ్లు వేసినట్లు సమాచారం. అతికొద్ది మంది అతిథుల సమక్షంలో మేళ తాళాల నడుమ ఈ వేడుక అట్టహాసంగా జరిగిందని తెలుస్తోంది. ఉదయపూర్ ప్యాలెస్ వేదికగా అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యులు సమక్షంలో వేదమంత్రాల సాక్షిగా విజయ్ దేవరకొండ -- రష్మిక మందన్న ఏడడుగుల బంధంలోకి అడుగు పెట్టారు. దాదాపు 8 సంవత్సరాలుగా డేటింగ్ చేస్తున్న ఈ జంట ఎట్టకేలకు వైవాహిక బంధంలోకి అడుగుపెట్టి అభిమానులను ఖుషీ చేశారు.విజయ్ దేవరకొండ- రష్మిక మందన్న వివాహ బంధంతో ఒక్కటి కావడంతో పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అటు విజయ్ ఫ్యాన్స్, ఇటు రష్మిక ఫ్యాన్స్ ఖుషీ ఖుషీ అవుతూ ఫుల్లుగా ఎంజాయ్ చేస్తున్నారు.

## ఒక్క
# హిట్టు పడలేదు

ఎవరు ఏ రంగాన్ని ఎంచుకున్నప్పటికీ, అందులో రాణించాలంటే ప్రతిభ ఉండాలి. టాలెంట్ ఒక్కటి ఉంటే సరిపోతుందా అంటే, కొంచెం అదృష్టం కూడా ఉండాలనుకోండి అనే సమాధానం వస్తుంది. అదృష్టం అనే విషయంలో ఎవరి అభిప్రాయాలు వాళ్లకి ఉంటాయి. కాకపోతే అదృష్టం అనే దాని గురించి అప్పుడప్పుడు నమ్మవలసి వస్తుంటుంది. అందుకు కారణాలు .. కళ్లముందు కనిపించేవే అని చెప్పాల్సి ఉంటుంది. ఆశించినస్థాయిలో గుర్తింపు రానప్పుడు .. విజయాలు అందనప్పుడు .. అదృష్టం లేదని చెప్పుకుంటూ ఉంటారు. అలాంటి అదృష్టాన్ని వెతికి పట్టుకునే పనిలో ఉంటారు. ప్రస్తుతం భాగ్యశ్రీ బోర్సే అదే పనిలో ఉందని అంటున్నారు. ఇప్పుడున్న కథానాయికలలో గ్లామరస్ బ్యూటీ ఎవరంటే కుర్రకారు ఠకీమని చెప్పే మాట భాగ్యశ్రీ బోర్సే. తుమ్మెదల్లాంటి కళ్లతో మనసులు దోచే ఈ సుందరికి ఇంతవరకూ హిట్టు పడలేదు. ఆమె అభిమానులు బెంగపెట్టుకోవడంలోని అసలు కారణం ఇదే. ఈ నేపథ్యంలో ఆమె అఖిల్ సరసన నాయికగా 'లెనిన' సినిమా చేస్తోంది. మురళీ కిశోర్ అబ్బూరి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను, అన్నపూర్ణ – సితార సంయుక్తంగా నిర్మిస్తున్నారు. 'మే'లో ఈ సినిమాను విడుదల చేసే ఆలోచనలో ఉన్నారు.



Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787